# 18 సూర్య

www.suryaa.com

వ వసంతంలోకి ...

రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్

గురువారం 7 నవంబర్ 2024 పేజీలు : 13


## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



తాండూరు మేజర్ న్యూస్ (నవంబర్ 06)ః తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం నాడు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కలిశారు. హైదరాబాద్ నగరంలోని సీఎం నివాసంలోనే ఉన్న తుమ్మల నాగేశ్వర్ రావుతో కలిసి ఎమ్మెల్యే సీఎంను కలిశారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు లిమిటెడ్ పాలక వర్గం ముఖ్యమంత్రి సహాయనిదికి ఒక్క కోటి యాబై ఒక్క లక్ష ఒక్క వెయ్యి నూట పదహారు రూపాయల చెక్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌సిఏబి చెర్మన్ రవీందర్ రావు, వైస్ చెర్మన్ సత్యయ్య తో పాటు డీసీసీబీ చెర్మన్స్ ఉన్నారు.

### రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మకంగా

# సమగ్ర కుటుంబ సర్వే నిర్వహిస్తాం

- రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ మంత్రి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు
- సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమంలో ద్వారా ప్రజలకు మెరుగైన ఫలితాలు అందుతాయి : ఎమ్మెల్యే కాలె యాదయ్య





**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, శంకర్పల్లి మేజర్‌న్యూస్ (నవంబర్ 06)**

తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వేను తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని జిల్లా ఇన్చార్జి మంత్రి, ఐటి మరియు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం రోజున శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని భవాని నగర్ కాలనీలో పోచమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయం ఆవరణలో సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య తో కలిసి ప్రారంభించారు. మిగతా 2లో

## సర్వేకు ప్రజలు సహకరించాలి

★ అధికారులు చేపట్టిన సర్వేను పరిశీలించిన కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిది, మేజర్‌న్యూస్ (నవంబర్ 06)ః జిల్లాలో ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే కు ఇండ్లకు వచ్చే అధికారులకు ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డ్ నెంబర్ 26 ఇష్కాన్ బాది, కాలనీలో , వికారాబాద్ మండలం గొట్టిముక్కుల గ్రామం లో సమగ్ర కుటుంబ సర్వే ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఒక ఇంటిలో ఎంత మంది కుటుంబ సభ్యులు, ఎన్ని కుటుంబాలు ఉన్నాయని వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఇంటి సర్వే సందర్భంగా సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాల్సిందిగా కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక ,ఆర్థిక, విద్య ,ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నదని, అందువలన తప్పు సమాచారం ఇవ్వకుండా సరైన సమాచారాన్ని ఇస్తే భవిష్యత్తులో ఈ సమాచారం ఉపయోగపడేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. మిగతా 3లో

## శంషాబాద్ బంద్ ప్రశాంతంగా ముగిసింది




శంషాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 06) : విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ మరియు హిందూ సంఘాల ఆధ్వర్యంలో శంషాబాద్ బందుకు పిలుపునిచ్చిన నేపథ్యంలో... శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎయిర్పోర్ట్ కాలనీ హనుమాన్ దేవాలయంలో నవగ్రహ విగ్రహాలపై దుండగుల దాడికి నిరసనగా విశ్వ హిందు పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన శంషాబాద్ బంద్ నిరసన మరియు ర్యాలీలో హిందూ సంఘాలతో బంద్ ప్రశాంతంగా ముగిసింది. మిగతా 2లో



## కుటుంబ సర్వే పూర్తయ్యేనాటికి ఖచ్చితమైన కుటుంబాల సంఖ్య రావాలి

★ కీసర,షామిర్ పేట మండలంలో సర్వేను పరిశీలించిన కలెక్టర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/కీసర మేజర్ న్యూస్ (నవంబర్ 06)ః రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) పూర్తయ్యేనాటికి ఖచ్చితమైన కుటుంబాల గణాంకాలు అందుబాటులోకి రావాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ అన్నారు. సమగ్ర సర్వేలో భాగంగా బుధవారం కీసర మండలంలోని రాంపల్లి దాయర, గోధుమకుంట గ్రామాల్లో మరియు షామిర్ పేటలోని అంతాయపల్లి లో సర్వే నిర్వహణను జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తాతో కలిసి కలెక్టర్ గౌతం పరిశీలించారు. మిగతా 3లో

## రెక్కీ చేసి .. పక్కా చోరీ

- కొత్త వెంచర్లే వారి టార్గెట్
- విద్యుత్ వైర్ల చోరీ ముఠా అరెస్టు
- రూ.12.50 లక్షల నగదు స్వాధీనం
- షాద్‌నగర్ ఏసీపీ ఎన్.సి.హెచ్ రంగస్వామి




ఫరూఖ్‌నగర్ , మేజర్‌న్యూస్ (నవంబరు 06) : ముందుగా రెక్కీ నిర్వహించి పథకం ప్రకారం దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తులను షాద్‌నగర్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు బుధవారం షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఏసీపీ ఎన్.సి.హెచ్. రంగస్వామి మీడియాకు వివరాలు వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పాలమాకుల గ్రామానికి చెందిన కట్టా శ్రీనివాస్, పెద్ద తుప్పర గ్రామానికి చెందిన అతని బంధువు కాకునూరి శ్రీకాంత్, మహేశ్వరం మండలం నల్లచెరువు తండాకు చెందిన బానోతు రాజు, పాలమాకులలో నివాసం ఉంటున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రం బిజ్నూర్ జిల్లా కోటకదర్ గ్రామానికి చెందిన దిల్‌వర్‌లు రాత్రి సమయాల్లో కొత్తగా చేస్తున్న వెంచర్‌లను టార్గెట్ చేసి అందులో ఏర్పాటు చేసిన విద్యుత్ వైర్లను, ఇనుప వస్తువులను దొంగిలించి అమ్ముకోవడం పనిగా పెట్టుకున్నారు. మిగతా 2లో



## రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మకంగా

# సమగ్ర కుటుంబ సర్వే నిర్వహిస్తాం





**మొదటిపేజీ తరువాయి...** అక్కడ కాలనీలోని కొన్ని ఇండ్ల వద్దకు వెళ్లి వారి కుటుంబ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ, రాష్ట్రంలో షెడ్యూల్ కులాలు మరియు షెడ్యూల్ తెగలు, మరుగు బలహీన వర్గాలు, ప్రజలకు సామాజిక మరియు ఆర్థిక, విద్యా ఉపాధి రాజకీయ సర్వే కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత పెరుగైన ఫలితాలు అందించేందుకు అబద్ధ కుటుంబ సర్వే అనే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని అన్నారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా చరిత్రలో నిలిచిపోయే విధంగా ఈ కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు. బడుగు బలహీన వర్గాలు, వెనుకబడిన తరగతులు, తెలుగు బడిన తెగలు, సామాజిక, ఆర్థిక, విద్య మరియు ఉపాధి, రాజకీయ అవకాశాలను మెరుగుపరిచే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోయే విధంగా ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. జిల్లాలోని 5384 ఎన్యుమరేషన్ బ్లాకులుగా విభజించి, ఒక బ్లాక్ లో 150 కి పైగా గృహాలు ఉంటాయని, ఎన్యుమరేటర్ నేరుగా వెళ్లి ప్రతి కుటుంబం వద్ద 30 నుంచి 40 నిమిషాలు సమయం కేటాయించి కుటుంబంలోని ప్రతి ఒక్కరి వివరాలు తెలుసుకొని ప్రభుత్వానికి అందజేస్తారని అన్నారు. దేశంలోనే ఇప్పటివరకు ఎప్పుడు చేయని విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, తమ నాయకుడు రాహుల్ గాంధీ సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని ఎంతో కిష్టాత్మకంగా చేపట్టడానికి ఇప్పటివరకు అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్రజలు తమ ఇంటి వద్దకు అధికారులు వచ్చినప్పుడు కుటుంబ సర్వే కార్యక్రమం లో ప్రతి ఇంటి యజమాని వారి ఇంటి యొక్క పూర్తి వివరాలను అధికారులకు ఇవ్వాలని సూచించారు. కొందరు ప్రతిపక్షాలు చేసే ఆరోపణలు ఎవరు పట్టించుకోవద్దని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తుందని అన్నారు. ఈ సర్వేకు ప్రజలందరూ సహకరిస్తేనే విజయవంతంగా అవుతుందని అన్నారు.



ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ ఈ కుటుంబ సర్వే ద్వారా ప్రజలు మరిన్ని అభివృద్ధి పథకాలు అందుకుంటారని తెలిపారు. దేశంలోనే ఈ కార్యక్రమం రోల్ మోడల్ గా అవుతుందని అన్నారు. అనంతరం సింగపూర్ వార్డులు లోని నిర్మిస్తున్న ఆంజనేయస్వామి ఆలయం ప్రారంభ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ భీమ్ భరత్, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్, సిపిఓ సౌమ్య, డిపిఓ సురేష్ మోహన్, ఆర్డిఓ చంద్రకళ, ఈ పి ఆర్ ఓ వెంకటేశ్వరరావు, ఎమ్మార్వో సురేందర్, ఎండిఓ వెంకయ్య గౌడ్, కమిషనర్ శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, కౌన్సిలర్లు చంద్రమౌళి, శ్రీనాథ్, రాములు, వాణి ప్రకాష్ గుప్తా, మాజీ ఎంపీటీసీ వెంకట్ రెడ్డి, సర్పంచ్ పొడువు శ్రీనివాస్, నాయకులు ఉదయ్ మోహన్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, ఎజాస్, కృష్ణారెడ్డి మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ బంద్ ప్రశాంతంగా ముగిసింది





**మొదటిపేజీ తరువాయి...** ఈ కార్యక్రమంలో హిందూ సంఘాలు హిందూ ధర్మ పరిరక్షణ కోసం ఎంతటికైనా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దేవాలయంపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేసి కట్టినంగా శిక్షించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం డీసీపీ కి వినతి పత్రం సమర్పించారు.

# రెక్కీ చేసి .. పక్కా చోరీ

**మొదటిపేజీ తరువాయి...** ఈ ఏడాది జనవరి 20న ఫరూఖ్‌నగర్ మండలం నాగులపల్లి గ్రామ శివారులోని వెంచర్‌లో విద్యుత్ వైర్లు దొంగతనానికి గురయ్యాయని హైదరాబాద్ జీడిమెట్లకు చెందిన నడింపల్లి మాధవవర్మ షాద్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. కాగా షాద్‌నగర్ పట్టణంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న నలుగురిని అదుపులోకి తీసుకొని విచారించగా వాస్తవాలు బయటపడ్డాయని ఏసీపీ వివరించారు. నిందితులపై సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లతో పాటు మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో మొత్తం 17 దొంగతనం కేసులు నమోదై ఉన్నాయన్నారు. నిందితుల్లో మొదటి వాడైన కట్టా శ్రీనివాస్ ఉదయం సమయాల్లో బైక్‌పై తిరుగుతూ కొత్త వెంచర్‌లు ఎక్కడ ఏర్పాటవుతున్నాయి, దొంగతనానికి తమకు అనుకూలంగా ఉంటుందా లేదా అని రెక్కీ నిర్వహిస్తాడు. అనంతరం తన బంధువు కాకునూరు శ్రీకాంత్‌కు, బానోతు రాజుకు సమాచారం ఇచ్చి వారికి చెందిన మినీ ట్రక్కుల సహాయంతో రాత్రి పూట దొంగతనం చేయాలనుకున్న వెంచర్‌లోకి చేరుకుంటారు. స్తంభాలు ఎక్కి వైర్లు కట్ చేసే నైపుణ్యం ఉన్న దిల్‌వర్ సహాయంతో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ వైర్లను కట్ చేసి అక్కడి నుండి తరలించి, స్క్రాబ్‌కు అమ్ముకుంటారు. ఇప్పటికీ ఈ తరహా దొంగతనాలు చేస్తూ సుమారు 23 లక్షల విలువ గల సామాగ్రిని వీరు దోచుకున్నారు. నిందితులను పట్టుకున్న షాద్‌నగర్ పోలీసులు వారి నుండి రూ. 12.50 లక్షల నగదుతో పాటు రెండు మినీ ట్రక్కులను, నాలుగు సెల్‌ఫోన్‌లు, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి సూచనల మేరకు శంషాబాద్ డీసీపీ, షాద్‌నగర్ ఏసీపీ పర్యవేక్షణలో సీసీఎస్ శంషాబాద్ సీఐ బృందం ఎస్ఐ అవినాశ్, షాద్‌నగర్ పట్టణ సీఐ విజయ్ కుమార్, డీఐ వెంకటేశ్వర్లు, కేసు విచారణాధికారి ఎస్ఐ శరత్ కుమార్, కానిస్టేబుళ్లు మోహన్, కర్ణాకర్, జాకీర్, రాజు, రఫిలు నిందితులను పట్టుకున్నట్లు తెలిపారు. కేసు ఛేదనలో చాకచక్యంగా వ్యవహరించిన సీసీఎస్ శంషాబాద్ టీం, షాద్‌నగర్ పోలీస్ టీమ్‌లను ప్రత్యేకంగా అభినందించి వారికి రివార్డులు అందజేశారు.

# సామాజిక కుల గణన సర్వే ప్రారంభం

### ★సర్వే నోడల్ అధికారి, కార్పొరేషన్ కమిషనర్‌తో పాటు మేయర్




బాలాపూర్ మేజర్ న్యూస్( నవంబర్ 06): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల అనుసరించి సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే సంబంధించిన 32వ డివిజన్ ఎస్సీ కమ్యూనిటీ హాల్లో సర్వే కార్యక్రమానికి నోడల్ ఆఫీసర్ నరసింహ రాజు కార్పొరేషన్ ప్రజా ప్రతినిధులు కార్పొరేషన్ సిబ్బంది తోపాటు మేయర్ పారిజాత నరసింహారెడ్డి లచే బుధవారం ప్రారంభించారు. అనంతరం కమిషనర్ సరస్వతి మాట్లాడుతూ.... ఇట్టి కార్యక్రమాన్ని ఎన్యుమరేటర్లు బుధవారం నుండి ఇంటింటికి వెళ్ళి యజమాని పేరు ఇంటి నెంబర్లు నమోదచేసి స్టిక్కర్లు అతికించడం జరుగుతుందని పేర్కొన్నారు. తదుపరి 9వ తారీకు నుండి 18 వ తారీకు వరకు కుటుంబాల వివరాలను సేకరిస్తారు. బడంగ్పేట్ నగరపాలక సంస్థలో దాదాపు 373 ఎన్యుమరేటర్లు బ్లాక్ లను గుర్తించడం జరిగింది. ఒక్కొక్క బ్లాక్లో సుమారు 150 గృహాల సమాచారం సేకరించబడును, పదిమంది ఎన్యూమరేటర్లు కు ఒక్కొక్కరి చొప్పున 38 మంది సూపర్వైజర్లు నియమించడమైనది అన్నారు. ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం అగుటకు సంబంధిత గృహ యజమానులు సహకరించవలసినదిగా కమిషనర్ సరస్వతి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కార్పొరేటర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు స్వాగతం పలికిన నోముల కాంగ్రెస్ నాయకులు

### ★ నోముల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాశం వెంకటేశ్ గౌడ్ ★ మాజీ ఎంపీటీసీ పల్లాటి జయానందం

మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 06) : కులగణన సర్వే ప్రారంభించడానికి మండలంలోని ఆరుట్ల గ్రామానికి విచ్చేస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి నోముల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాశం వెంకటేశ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ పల్లాటి జయానందం ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు నోముల వద్ద ఎమ్మెల్యే వాహనం ఆపి స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించారు. కులగణన కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులంతా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే కోరారు. కులగణన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా ప్రకారం రిజర్వేషన్ల కేటాయింపు జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. కులగణనలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లాటి జంగయ్య, పల్లాటి బాల్‌రాజ్, పల్లాటి రవీందర్, ఉపేందర్ రెడ్డి, గంట కృష్ణ, దూసరి శ్రీనివాస్ గౌడ్, పల్లాటి భాస్కర్, కందకట్ల జైపాల్ రెడ్డి, ఇంద్రా రెడ్డి, ఎండీ రియాజ్, కసరమోని జంగయ్య



యాదవ్, పల్లాటి శ్రీనివాస్, రవి, మాదరమోని హరీష్, బీర్ల బీరప్ప ఉన్నారు.



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 06):జల్ పల్లి మున్సిపాలిటి కమిషనర్ గా భాధ్యతలు చేపట్టిన వెంకట్ రామ్ కు మున్సిపాలిటి కార్యాలయంలో బుధవారం జల్ పల్లి మున్సిపాలిటి కాంగ్రెస్ పార్టీ మహిళ కమిటీ అధ్యక్షురాలు నసీమ్ సుల్తానా, రహ్మత్ బేగం, నసీమ్ మినహాజ్ లు మున్సిపాలిటి కార్యాలయంలో కలసి శాలువా కప్పి పుష్ప గుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కుటుంబ సర్వే పూర్తయ్యేనాటికి ఖచ్చితమైన కుటుంబాల సంఖ్య రావాలి

● కలెక్టర్ గౌతం పోట్రూ ● కీసర, షామీర్ పేట మండలంలో సర్వేను పరిశీలించిన కలెక్టర్



అంతాయపల్లిలో సర్వే పరిశీలన చేస్తున్న కలెక్టర్

**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... సర్వే పూర్తయ్యే నాటికి ఖచ్చితమైన కుటు ంబాల సంఖ్య రావాలన్నదే తమ లక్ష్యమని ఎంపిడిఓ మున్సిపల్ కమిషనర్ లకు సూచనలు ఇచ్చారు. ఇల్లు ఉన్నప్పటికీ, ఇతర జిల్లాల్లో నివసిస్తున్న వారు స్వచ్ఛం దంగా ఒకే చోట వారి వివరాలు నమోదు చేసుకోవాలని, అలాగే ఎన్యుమరేటర్లకు అవసరమైతే అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని నోడల్ అధికారులకు ఆదేశించారు. సర్వే ప్రొఫార్మాలను భద్రపరిచేందుకు అవసరమైన ఫైల్ ఫోల్డర్లు, బ్యాగులు ఎన్యుమరేటర్లకు అవసరమైన మేరకు అందించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ గౌతం, ఇంటింటికి అతికించిన స్టిక్కర్లు, సర్వేకు సంబంధించిన ప్రొ ఫార్మాలను పరిశీలించి, సర్వే నిర్వహణ పద్ధతిని



గోధుమ కుంటలో కుటుంబ సర్వే పై ఎంపీడీవోను వివరాలు అడుగు చున్న కలెక్టర్ గౌతం

గమనించారు. ఆయన ఎన్యుమ రేటర్‌తో మాట్లాడి, కుటుంబ సభ్యులను ఏమేమి ప్రశ్నలు అడుగుతున్నారో, ఎన్ని ఇండ్లకు వెళ్లాల్సి ఉందో తెలుసుకున్నారు. సర్వేలో కుటుంబ యజమానులు వారి ఆధార్, ఓటర్ కార్డులను చూపేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు.సూపర్ వైజర్లు మరియు ఎన్యుమరేటర్లు సమయానికి హాజంవుతున్నారా అని ఎంపిడిఓ గ్యామ నాయక్‌ను కలెక్టర్ అడిగి తెలుసుకు న్నారు. సర్వేలో ఇంటి యజమానుల వివరాలను స్వయంగా అడిగి తెలుసుకుని, సర్వే స్టిక్కర్‌ను అతికించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ డెవలప్ మెంట్ ఆఫీసర్ వినోద్ కుమార్, కీసర ఎంపిడి ఓ గ్యామ నాయక్, నోడల్ ఆఫీసర్ సుకీర్తి, కీసర తహసీల్దారు అశోక్ కుమార్, శామీర్ పేట్ తహసీల్దారు యాదగిరి రెడ్డి, తూంకుంట మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్,కీసర ఎంపీవో నంద కిశోర్, గ్రామ కార్యదర్శులు సురేశ్ రెడ్డి, తిరుపతి రెడ్డి,ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మెగా రక్తదాణ శిభిరం

● పర్వతాపూర్ ఆరోరాలో థలసేమియా భాదితులకోసం 100 యూనిట్ల రక్తదానం చేసిన విద్యార్థులు



రక్తదాణ శిబిరంలో పాల్గొన్న ఆరోరా విద్యార్థులకు ప్రశంశాపత్రాలు అందిస్తున్న కాలేజ్ యాజమాన్యం

మేడిపల్లి మేజర్ న్యూస్ (నవంబర్ 06)ః పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని అరోరా యూనివర్సిటీ పర్వతాపూర్ క్యాంపస్ రెండవ వార్షిక ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం థలసేమియా బాదితులకోసం థలసేమియా అకాడమితో కలిసి ఆరోరా క్యాంపస్ సెమినార్ హాల్లో మేఘా రక్త ధాణశిబిరాన్ని యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ శ్రీలత చేవూరి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అదిక సంఖ్యలో పాల్గొని రక్తదాణం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. విధ్యార్థులు, అధ్యాపకులు నిస్వార్ధంగా తలసేమియా భాదితుల కోసం సుమారుగా 100 యూనిట్ల రక్తాన్ని ధానం చేసి అందించడం చాలా గొప్ప విషయమని అన్నారు. అలాగే సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా రక్త ధాణం చేసి అపదలో ఉన్నవారి ప్రాణాలు కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా డాక్టర్ రాకేష్ చంద్ర నర్వా కోఆర్డినేటర్ డాక్టర్ గాయత్రి ఆద్వర్యంలో రక్తదాణ శిబిరాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో కే చంద్రశేశర్, విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వేకు ప్రజలు సహకరించాలి

● అధికారులు చేపట్టిన సర్వేను పరిశీలించిన కలెక్టర్ ప్రతీక్ జైన్



సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

**మొదటిపేజీ తరువాయి...** ఇంటింటి సర్వే కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, ఈరోజు నుండి 8 వరకు ఇండ్లను సందర్శించి ఇండ్ల జాబితాను రూపొందించడం జరుగుతుందని, అనంతరం సర్వేకు ప్రభుత్వం రూపొందించిన సుమారు 75 కాలంలలో వివరాల సేకరణ చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పట్టాదారు పాస్ బుక్ వంటివి సిద్ధంగా ఉంచుకుని ఎన్యుమరేటర్లకు అందుబాటులో ఉండి సమాచారం ఇచ్చి సహకరించాలని అన్నారు సర్వే ఫారంలో ఎన్యుమరేటర్లు ఎట్టి పరిస్థితులలో తప్పులు నింపవద్దని, ఏవైనా సందేహాలు ఉంటే సూపర్వైజర్లు, లేదా మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. ఇండ్ల జాబితా తయారీ సందర్భంగా ఇంటిని సందర్శించినట్లుగా స్టిక్కర్ అతికించాలని తెలిపారు. సర్వే ఫారం లో పూర్తి వివరాలను నింపాలని తెలిపారు. జిల్లాలోని అందరు మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు సమగ్ర సర్వే విషయంపై విస్తృతంగా టామ్ టామ్ వేయించాలని ఆదేశాలు జారీ చేశారు. సమగ్ర సర్వేకు వివరాలు ఇచ్చేందుకు ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. ఆకస్మికతనిఖీల ద్వారా కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, ఏంపిడిఓ, తహసీల్దార్,ఎన్యుమరేటర్లు తదితరులు ఉన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వేను ప్రారంభించిన వజ్రేశ్ యాదవ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(నవంబర్,06):తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సామాజిక, ఆర్థిక, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభోత్సవం తూంకుంట మున్సిపల్ పరిధిలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షులు మరియు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ గారు ముఖ్య అతిథిగా పాల్గొని, సర్వే నిర్వహణ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, మున్సిపల్ కమిషనర్ ఆర్. వెంకట్ గోపాల్, కౌన్సిలర్ సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మున్సిపల్ కాంగ్రె స్ ప్రధాన కార్యదర్శి రాజబోయిన శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షుడు వలందాస్ మురళి గౌడ్, నాయకులు బాణాల జనార్ధన్ రెడ్డి, సింగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బొల్లాబోయిన నాగమణి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూంకుంట జగదీశ్, తదితరులు సర్వే నిర్వహణలో పాల్గొ న్నారు. తోటకూర వజ్రేష్ యాదవ్ సర్వే సిబ్బందికి మార్గదర్శకాలు అందిస్తూ, సర్వే ద్వారా సక్రమ సమాచారం సేకరించేందుకు ప్రతి ఇంటి వద్దకు చేరుకుని ప్రజలకు సహకరించాలని పిలుపునిచ్చారు.

# సమగ్ర కుటుంభ ఇంటింటి సర్వే

● ప్రారంభించిన మేయర్ అమర్ సింగ్



మేడిపల్లి మేజర్ న్యూస్ (నవంబర్ 06)ః పీర్జాదిగూడ నగరపాలక సంస్థ పరిధిలో బుధవారం నుండి ప్రారంభమైన సమగ్ర ఇంటింటి కుటుంభ, కుల గణన సర్వే కార్యక్రమాన్ని పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో మేయర్ అమర్ సింగ్. డిప్యూటిమేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి 245 మంది ఎన్యుమరేటర్లు, 25 మంది సూపర్ వైజర్లుతో కలిసి ప్రతి కుటుంభం యొక్క సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాది మరియు కుల గణన సర్వేను నిర్వహిస్తారని కమిషనర్ త్రిలేశ్వర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, నగరపాలక సంస్థ నోడల్ ఆఫీసర్ రాజేందర్ జిల్లా కోఆపరేటివ్ అధికారి ఇంటింటి సర్వేను పర్యవేక్షిస్తారని తెలిపారు.

# సాయి హిల్స్ కాలనీ ముఖద్వారం కమాన్ భూమిపూజ

● భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి కాలనీ అధ్యక్షుడు మధుసూదన్



మేడిపల్లి మేజర్ న్యూస్ (నవంబర్ 06)ః పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ 25వ డివిజన్ సాయిహిల్స్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీ ముఖధారం ఖమాన్ ఏర్పాటు కోసం బుధవారం స్థానిక 25వ డివిజన్ కార్పోరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి భూమి పూజ చేసి పనులను ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు మధుసూధన్ కార్యదర్శి మోహన్ రెడ్డి, సత్యనారాయణ, బాణు,25వ డివిజన్ కాలనీల వాసులు తదితరులు పాల్గొన్నారు.

# వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

యాలాల మేజర్ న్యూస్ (నవంబర్ 06)ః

మండలం పరిధిలోని అక్కంపల్లి, నాగసముందర్, గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించి మాట్లాడారు. రైతులు పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రహించి ఏ గ్రేడ్ క్వింటాలుకు రూ.2320, బి గ్రేడ్ రూ.2,820 మద్దతు ధర అందిస్తున్నామని తెలిపారు. రైతులందరూ దళారుల చేతుల్లో మోసపోకుండా ప్రభుత్వం నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవాలని,ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో యాలాల ఐకేపీ ఎపిఎం ప్రమీల, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి,సీసీ భీమమ్మ విఓఎ మహే ష్ మహిళా సంఘాల



సభ్యులు అంజిలమ్మ లక్ష్మి అన్నపూర్ణ మాజీ సర్పంచ్ లక్ష్మినారాయణ గ్రామ పెద్దలు కొత్త మల్లప్ప రాములు దాసరి శ్రీనివాస్ యువ నాయకులు ర్యాలపేట నగేష్,నర్సిములు నాగప్ప,రామచందర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణను అమలు చేయకపోతే రేవంత్ రెడ్డి సర్కార్‌తో యుద్ధమే

▶▶ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగ ▶▶ ఎస్సి వర్గీకరణ లేకుండానే ఉద్యోగాలను భర్తీ చేయడమంటే మాజాతుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టడమే ▶▶ ఎస్సి వర్గీకరణ అమలు అయ్యేంత వరకు ఉద్యోగ నియామకాలన్ని నిలిపివేయాలి




మహేశ్వరం,మేజర్‌న్యూస్(నవంబరు6): ఎస్సి వర్గీకరణను అమలు చేయకపోతే రేవంత్ రెడ్డి సర్కార్ తో యుద్ధమే కొనసాగుతుందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ అన్నారు. బుధవారం తుక్కుగూడ లో కళ శ్రీ గార్డెన్ లో ఎస్సి వర్గీకరణ చేయకుండానే ఉద్యోగాలను భర్తీ చేస్తూ మాదిగలకు అన్యాయం చేస్తున్న ప్రభుత్వం పై రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ల నరసింహ మాదిగ అధ్యక్షత వహించగా మాదిగ ధర్మయుద్ధం మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ.. తీర్పు వెలువడిన వెంటనే అసెంబ్లీ సాక్షిగా దేశంలో మేమే మొదట వర్గీకరణ అమలు చేస్తామని, అన్ని నోటిఫికేషన్లకు వర్తించేలా ఆర్డినెన్సు తెస్తామని మోసపు మాటలు చెప్పిన ముఖ్యమంత్రి ఎస్సి వర్గీకరణ లేకుండానే ఉద్యోగాలను భర్తీ చేస్తూ నమ్మకద్రోహం చేస్తున్నాడని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి నమ్మితే ఎంత మోసం చేస్తాడో టీచర్ల ఉద్యోగాల నియామకాలతో తేలిపోయిందని, 11 వేయిలకు పైగా ఉద్యోగాల్లో ఎస్సి వర్గీకరణ లేకపోవడం వలన మాదిగ, మాదిగ ఉప కులాలు తీవ్రంగా నష్టపోయాయని, మరల గ్రూపు 1,2,3,4 ఉద్యోగాలు, వివిధ డిపార్ట్మెంట్ల ఉద్యోగాలను కూడా మనకు దక్కకుండా రేవంత్ రెడ్డి కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు.

ఎస్సి వర్గీకరణను అమలు చేయడానికి నిర్లక్ష్యం ఎందుకని, పక్క రాష్టాలు పంజాబ్, హర్యానా, తమిళనాడు రాష్ట్రాలు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎస్సి వర్గీకరణ అమలు చేస్తుంటే దేశంలో నేనే మొదట అమలు చేస్తామన్న ముఖ్యమంత్రి కాలయాపన చేస్తున్నాడని విమర్శించారు. రేవంత్ రెడ్డి మాటలకు, చేతలకు చాలా వ్యత్యాసం ఉంటుందని మాటలను నమ్మి మోసపోవడం కాదు, తను ఆడే కమిషన్ నాటకాలు, మాటలతో మభ్యపెట్టడం కాదు చిత్తశుద్ధి, నిజాయితీ ఉంటే అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని అమలుపరచు అని హితవు పలికారు. ఎస్సి వర్గీకరణ లేకుండానే ఉద్యోగాలను భర్తీ చేయడమంటే మాజాతుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టడమేనని ఆలస్యం చేయకుండా తక్షణమే ఎస్సి వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేశారు. 30 ఏండ్లుగా అనేక త్యాగాలు, పోరాటాల ఫలితంగా భారత అత్యున్నత న్యాయవ్యవస్థ ద్వారా సాధించుకున్న విజయాన్ని మన ధరికి చేర్చకుండా, మన నోటికాడి బుక్కను లాగేస్తున్న ద్రోహి రేవంత్ రెడ్డి అని అన్నారు ఉమ్మడి జిల్లాలో ధర్మ యుద్ధ సభలు జరుగుతున్నాయని, తర్వాత రథయాత్రతో తెలంగాణలో ఉన్న అన్ని నియోజక వర్గాలు, మండలాలను చుట్టుముట్టి డిసెంబర్ 21న ఛలో హైదరాబాద్ తో ధర్మయుద్ధ మహాప్రదర్శనతో రేవంత్ రెడ్డి సర్కార్ తో తాడోపేడో తేల్చుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రావుగళ్ల బాబు మాదిగ, జాతీయ కళమండలి అధ్యక్షులు, సీనియర్ నాయకులు మద్దిలేటి మాదిగ, కేశపగా రాంచందర్ మాదిగ, భైరపోగు శివకుమార్ మాదిగ, పంగ ప్రణయ్ మాదిగ , మల్లికార్జున్ మాదిగ,వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ఆనంద్ మాదిగ, గట్టగల్ల ప్రశాంత్ మాదిగ, సిద్దులు మాదిగ, పోతుగంటి కృష్ణ,సీనియర్ నాయకులు శంకర మాదిగ బచ్చులకూర స్వామి మాదిగ,బక్కని రవి మాదిగ, బొర్ర రవి, జంగయ్య, భాను, శివాజి, మహేష్, మహిళా నాయకురాలు సలోని, సౌజన్య, మహేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ సమగ్ర ఇంటింటి సర్వే దేశానికే ఆదర్శం

▶▶ కులగణన, సమగ్ర సర్వేతో అర్హులైన ప్రజలందరికి సామాజిక, ఆర్థిక, రాజకీయరంగాల్లో లబ్ధి ▶▶ ప్రజలంతా కులగణన విజయవంతానికి సహకరించాలి : కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని కొండల్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 06): తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆర్థిక, సామాజిక స్థితిగతులను గుర్తించి అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని కొండల్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కులగణన కార్యక్రమం దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం కొండల్‌రెడ్డి మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వే సమర్థవంతంగా నిర్వర్తించేందుకు ఉపాధ్యాయులు, వివిధ శాఖల ఉద్యోగులైన ఎన్యుమరేటర్లకు ప్రభుత్వం శిక్షణ ఇప్పించిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన, స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పులు వెలువడుతున్న తరుణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలువురు మంత్రులు, ఉన్నతాధికారులతో చర్చించి డెడికేటెడ్ కమిషన్‌ను సైతం ఏర్పాటుచేయాలని ఆదేశించినట్లు ఎస్.కె.ఆర్ వివరించారు. గ్రామాలకు వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలంతా సహకరించి ఇంటింటి సమగ్ర కుటుంబసర్వేను విజయవంతం చేయాలని కొండల్‌రెడ్డి కోరారు.

# మార్పు కోసం కుల గణన : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉద్యోగ, ఉపాధి కుల గణన సర్వేను చేపట్టింది**







కేశంపేట్ మేజర్ న్యూస్ (నవంబర్ 6): కుల గణనతో దేశానికే తెలంగాణను రోల్ మోడల్ గా నిలబెడుతున్నం అన్ని ఎంఎల్ఏ వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం కేశంపెట్ మండలం లోని పోమాల పల్లి గ్రామంలో ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడుతూ..కులగణన సామాజిక కులాల అభివృద్ధి కి తోడ్పడుతుంది.అన్ని తెలిపారు. కుల గణన చేయడం దేశంలో చరిత్రాత్మక నిర్ణయాన్ని తెలంగాణ ప్రజలు హర్షించదగ్గ విషయం కావున ప్రతి ఒక్కరూ ఈ కుల గణన కార్యక్రమంలో పల్గొన్ని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రాజారత్నం, ఎంపిడిఓ రవిచంద్ర కుమార్ రెడ్డి, తాసిల్దార్ అజంఅలీఖాన్,అగ్రికల్చర్ ఏ ఈ ఓ శిరీష, ఎం ఈ ఓ చంద్రశేఖర్ , ఎంపీ ఓ కిష్టప్ప , పి ఆర్ ఏ ఈ నర్సింగ్ రావ్, పంచాయతీ సెక్రటరీ సాయి ప్రసాద్,పోమా పల్లి సర్పంచ్ కృష్ణయ్య,మాజీ సర్పంచ్ హనుమగండ్ల రమేష్,ఆధ్వర్యంలో నిర్వహించిన కుల గణన కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తాంద్ర విశాల శ్రావణ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడ వీరేశం,యువజన అధ్యక్షులు భాస్కర్ గౌడ్,జగదీశ్వర్,మాజీ సర్పంచ్ రాం రెడ్డి ,అంజయ్య,వెంకటేష్,ఆనంద్,మల్లేష్,రాజశేఖర్,లింగం,మాజీ సర్పంచ్ కృష్ణయ్య,సురేష్ రెడ్డి ,ఇబ్రహీం, సురేష్,రాములు రావుల పెంటయ్య ,సచిన్,మల్లేష్ గౌడ్,ప్రకాష్ గౌడ్, నగేష్, రాఘవేందర్, నవీన్, ప్రభాకర్, కరుణాకర్,లింగం,అనిల్,చంద్ర రెడ్డి, చంద్రయ్య,నరేందర్,మహేష్,మనోహర్ గౌడ్ పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ రిజర్వాయర్‌ను సందర్శించిన : కౌన్సిలర్ ఉషారాణి



గండిపేట్, మేజర్ న్యూస్ (నవంబర్06): నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులోని మిషన్ భగీరథ రిజర్వాయర్ చుట్టూ నిర్మిస్తున్న ప్రహరీ గోడ పనులను బుధవారం మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించిన కౌన్సిలర్ ఉషారాణి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నార్సింగ్ గ్రామ ప్రజల దాహార్తిని తీర్చడానికి తాను పడ్డ శ్రమకు ప్రతిఫలం దక్కిందని అన్నారు. దశాబ్దాల కాలం నుండి నార్సింగ్ గ్రామంలో త్రాగునీటికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారిని గుర్తు చేశారు. తాను కౌన్సిలర్ గా పదవి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి నార్సింగి ప్రజలకు మంచినీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నానని వెల్లడించారు. నేడు 17వ వార్డులో ప్రతి ఇంటికి మంచినీరు అందించి త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ మాధవరెడ్డి, వాటర్ లైన్ మాన్ సన్నీ, కిరణ్, వెంకటేష్, పారిశుద్ధ్య కార్మికులు వసంత ,లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# హైదర్‌గూడ శ్రీశ్రీశ్రీ పోచమ్మ దేవాలయ పునర్ నిర్మాణ పూజలు ప్రారంభం



రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్ )వేధపండితుల మంత్రోచరణల మధ్య అత్తాపూర్ డివిజన్ హైదర్‌గూడలోని శ్రీ పోచమ్మ దేవాలయ పునర్ నిర్మాణ పూజలు బుధవారం ఘనంగా ప్రారంభమైయ్యాయి. తెల్లవారుజాము నుంచే దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. స్థానిక ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహకులు భారీ ఏర్పాటు చేశారు. దేవాలయంలో హెూమాన్ని నిర్వహించి అమ్మవారి విగ్రహాన్ని పురవీధుల్లో ఊరేగించారు. హైదర్‌గూడ పోచమ్మ దేవాలయం పునర్ నిర్మాణం సందర్భంగా హైదర్‌గూడలో పండుగ వాతావరణం నెలకొంది. కోరిన కోరికలు తీర్చే చారిత్రాత్మకమైన పోచమ్మ దేవాలయాన్ని అధునాతన పద్ధతిలో అభివృద్ధి పరచనున్నామని దేవాలయ కమిటి సభ్యులు వెల్లడించారు. దాతల నుంచి విరాళాలను సేకరిస్తున్నామని దేవాలయ నిర్మాణానికి తమవంతు సహకారం అందించాలని కోరారు. ఈ పూజల్లో సోమారం రాజ్‌కుమార్, సోమారం రవీందర్, వనం నర్సింహ్మా, బాలసుబ్రహ్మణ్యం, కొలన్ సుభాష్‌రెడ్డి, బాలమురళీకృష్ణ, శ్రీకాంత్, సోమవారం శ్రీనివాస్, ప్రణవ భక్త సమాజం సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్‌కు శుభాకాంక్షల వెల్లువ



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 06):ఇటీవలే జల్ పల్లి మున్సిపాలిటీ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన బి వెంకట్రామ్ ను జల్ పల్లి పురపాలిక కాంగ్రెస్ నాయకులు సయ్యద్ యూసుఫ్ పటేల్, పందెం కొండల్ యాదవ్,బిఆర్ఎస్ నాయకులు షేక్ అఫ్జల్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. జల్ పల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని, తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలో అనేక సమస్యలు ఉన్నాయని, వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన కలెక్టర్ ప్రతీక్ జైన్



సర్వేను పరిశీలిసుతన్న కలెక్టర్ ప్రతీక్ జైన్

పరిగి రూరల్, మేజర్‌న్యూస్ (జులై 06)ః పరిగి మండల పరిధిలోని సుల్తాన్పూర్ గ్రామంలో లో ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే కు ఇండ్లకు వచ్చే అధికారులకు ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం ప్రారంభమైన సామాజిక ,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను పరిగి మున్సిపాలిటీ పరిధిలోని వార్డ్ నెంబర్ 5, సుల్తాన్ పూర్ గ్రామ పంచాయతీలో సమగ్ర కుటుంబ సర్వే ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎ ఒక్క ఇంటిని కూడ వదలకుండాప్రతి ఇంటిని సర్వ్ చేయాలనీ అన్నారు. ప్రతి ఒక ఇంటిలో ఎంత మంది కుటుంబ సభ్యులు, ఎన్ని కుటుంబాలు ఉన్నాయని, ఇంటి నెంబర్ లేని ఇండ్లు ఉన్నాయా , ఏమైనా సమస్యలున్నాయా వివరాలు అడిగి తెలుసు కున్నారు. సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాల్సిందిగా కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక ,ఆర్థిక, విద్య ,ఉపాధి, రాజకీయ ,కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నదని, అందువలన తప్పు సమాచారం ఇవ్వకుండా సరైన సమాచారాన్ని ఇవ్వాలని అన్నారు.,ఈరోజు నుండి 8 వరకు ఇండ్లను సందర్శించి ఇండ్ల జాబితాను రూపొందించడం జరుగుతుందని, ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పట్టాదారు పాస్ బుక్ వంటివి సిద్ధంగా ఉంచుకుని ఎన్యుమరేటర్లకు అందుబాటులో ఉండి సమాచారం ఇచ్చి సహకరించాలని అన్నారు. సర్వే ఫారంలో ఎన్యుమరేటర్లు ఎట్టి పరిస్థితులలో తప్పులు నింపవద్దని, ఏవైనా సందేహాలు ఉంటే సూపర్వైజర్లు, లేదా మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. ఇండ్ల జాబితా తయారీ సందర్భంగా ఇంటిని సందర్శించినట్లుగా స్టిక్కర్ అతికించాలని తెలిపారు. సర్వే ఫారం లో పూర్తి వివరాలను నింపాలని తెలిపారు. సమగ్ర సర్వేకు వివరాలు ఇచ్చేందుకు ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమం లో డి ఆర్ డి ఏ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య , తహసిల్దార్ ఆనంద్ రావు ,ఎన్యుమరేటర్లు తదితరులు ఉన్నారు.

# మైనర్ పిల్లలకి వాహనాలను ఇవ్వకూడదు

**● జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ప్రధాన కార్యదర్శి న్యాయమూర్తి. డి బి. షీతల్**




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ప్రధాన కార్యదర్శి న్యాయమూర్తి. డి బి. షీతల్

వికారాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 06)ః వికారాబాద్ జిల్లా కేంద్రములో ని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో చట్టలపై అవగాహనా కార్యక్రమన్ని నిర్వాహయించిన జిల్లా న్యాయసేవ అధికార సంస్థ ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవ సంస్థ ప్రధాన కార్యదర్శి.. డి బి శితల్. మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలు వాహనాలు నడుపుతున్నప్పుడు ఏదోసాదించినట్లు మురిషిపో తోంటారు. కానీ మైనర్ నడిపిన వాహనము ఎమన్నా ప్రమాదము జరిగినప్పుడు ఎక్కువ బాధపడేదిబకూడా తల్లిదండ్రులే ఎందుకంటే మైనార్లకి డ్రైవింగ్ లైసెన్స్ ఉండదు. వారికి ఉన్న తక్కువ పరిజ్ఞానముతో వాహనము నడుపుతున్నప్పుడు అది ఎలకంట్రోల్ చెయ్యాలో తెలియక అయోమయం లొ ఉంటారు కాబట్టి మైనార్లు వాహనాలు నడపడము అనేది చాలా ప్రమాదకరమే అనుకోకుండా ప్రమాదము జరిగితే . న్యాయపరంగా చిక్కులు ఎదురైవుతాయు ముక్యంగా తమవాహనాల ప్రమాదబీమా ఉండేటట్లు తప్పనిసరి సుసుకోవాలి మైనర్ లు వాహనాలు నడిపి ప్రమాదముకు గురిఅయినట్లు అయితే వారిపై కేసు కూడా నమోదు అవుతుంది అందుకని తల్లిదండ్రులు తమపిల్లకి వాహనా లను ఇవ్వకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లేగలేడ్ న్యాయవాది వెంకటేష్, డిప్యూటీ లీగలేడ్ న్యాయవాది పి రాము, న్యాయవాది అవుటి రాజశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాకా వెంకటేశం, ఉపాధ్యాయులు కరుణాకర్, జనార్ధనరెడ్డి, విజయలక్ష్మి, మహేశ్వరీ, సరస్వతి ,హరిచందర్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాలుగోన్నారు.

# సమగ్ర ఇంటింటి సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

**● మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి**




పోచారం మున్సిపాలిటీ అన్నానగర్‌లో ఇంటింటి సర్వేను ప్రారంభిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి తదితరులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(నవంబర్ 06) : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తెలిపారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నానగర్‌లో స్థానిక చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డితో కలసి సమగ్ర ఇంటింటి సర్వేను ఇంటికి స్టిక్కర్ అంటించి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అసలైన నిరుపేదలకు చేర్చేందుకు సమగ్ర కుటుంబ సర్వేను చేపట్టిందని దీనికి ప్రజలంతా సహకరించాలని అన్నారు. ఇంటింటి సర్వే అన్ని కులాల వారికి ప్రధాన్యత లభిస్తుందని చెప్పారు.

**సీఎంఆర్‌ఎఫ్ ఎల్‌ఓసి చెక్కు పంపిణీ**

పోచారం మున్సిపాలిటీ పరిధి నారపల్లికి చెందిన షేక్ అంజాద్ భార్య సౌలే బీ అనారోగ్యం కారణంగా నీమ్స్ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతుంది. ఆర్థికంగా పేదవారు కావటంతో ముఖ్యమంత్రి సహాయం నిధి నుండి మంజూరు అయిన రూ. 2లక్షల విలువ గల ఎల్‌ఓసి చెక్కును స్థానిక చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డితో కలసి మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి చేతుల మీదుగా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, పోచారం మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కమిషనర్ వీరా రెడ్డి, కౌన్సిలర్లు గొంగళ్ళ మహేష్ కురుమ, మెట్టు బాల్ రెడ్డి, సింగిరెడ్డి సాయిరెడ్డి, బెజ్జంకి హరిప్రసాద్ రావు, బాలగోని వెంకటేష్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు అక్రమ్ అలీ, మేనేజన్ అంజన్ రెడ్డి, పోచారం మాజీ ఉపసర్పంచ్ ఆకిటి బాల్‌రెడ్డి, నాయకులు సామల బుచ్చిరెడ్డి, అబ్బవతిని నరసింహ, మోటుపల్లి శ్రీనివాస్, సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, కందుల కుమార్, వివిధ పార్టీల నాయకులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నారపల్లికి చెందిన లబ్దిదారునికి ఎల్‌ఓసి అందజేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి తదితరులు.

## ప్రారంభమైన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 06)ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రారంభమైన కులగణన సర్వే బుధవారం కుల్కచర్ల మండల వ్యాప్తంగా అధికారికంగా ప్రారంభమయ్యింది. సర్వే నిర్వహించే ప్రభుత్వ ఉపాధ్యాయులు మూడు రోజులపాటు తొలుత కుటుంబాలను గుర్తించే పనిలో ఉన్నారు. ఇంటింటికి వెళ్లి ఎన్ని కుటుంబాలు ఉన్నాయో గుర్తించి స్టిక్కర్లు అతికిస్తున్నారు. ఈనెల 9న వివరాలు నమోదు చేస్తామని సమగ్ర కుటుంబ సర్వేలో ఏయే అంశాలు చెప్పాలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.



# సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**● వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్**



మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 6): ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఎన్యూమరేటర్‌లు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అన్నారు. బుధవారం కొడంగల్ మున్సిపల్ పరిధిలోని 10వ వార్డులో జరిగిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి సర్వేను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సర్వేకు ప్రజలు అందుబాటులో ఉంటూ అన్నీ వివరాలతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ప్రతీ ఇంటిలో ఎంత మంది సభ్యులు, కుటుంబాలు ఎన్ని ఉన్నాయి, ఇంటి నెంబరు లేని ఇళ్లు ఉన్నాయా తదితర వాటిని అడిగి తెలుసుకున్నారు. సర్వే కోసం వచ్చిన ఎన్యూమరేటర్లకు ప్రజలు సరైన సమాచాన్ని ఇచ్చి సహకరించాలని కోరారు. సర్వేలో ఎన్యూమరేటర్లు తప్పులు లేకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఏవైనా సందేహాలు ఉంటే సూపర్‌వైజర్‌లు, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోతో నివృత్తి చేసుకోవాలన్నారు. అనంతరం అప్పాయిపల్లి లో ఐకేపీ మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ధాన్యం సేకరణ ప్రక్రియను పరిశీలించి నిర్వాహకులతో అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యాన్ని సేకరించాలని సూచించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన వివరాలను ఓపీఎంఎస్‌తో పాటు లోకల్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, ఎన్యూమరేటర్‌లు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

**● తాండూర్ డీఎస్పి బాలకృష్ణ రెడ్డి**




యాలాల మేజర్ న్యూస్ (నవంబర్ 06)ః మండలం పరిధిలోని రాజీవ్ స్వగృహ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల,కళాశాలలో వికారాబాద్ జిల్లా సిటీం ఆధ్వర్యంలో నిర్వహించే సైబర్ నేరాల గురించి అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాండూర్ డిఎస్పి బాలకృష్ణరెడ్డి, తాండూరు రూరల్ సీఐ శ్రీనివాస్ రెడ్డి యాలాల ఎస్ఐ శంకర్ సిబ్బంది,ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సైబర్ నేరాల పై అవగాహన కార్యక్రమం నకిలీ ఫోన్ కాల్స్ ఎస్ఎంఎస్ లు,ఈ సిమ్ కార్డు మోసాలు,మోసపూరిత లింకులు, ఓటీపీలు వంటి నేరాల మాదకద్రవ్యాలు డ్రగ్స్ గంజాయి కో కాయిన్, రోడ్డు భద్రత డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, బ్యాంకింగ్ ఆన్లైన్ మోసాలు, మహిళలపై జరుగుతున్న నేరాలు, 100 డయల్, సిటీం 181, బాల్య వివాహాలు,మానవ అక్రమ రవాణా 1098, అంటరానితనం వివిధ అంశాలపైన అవగాహన కల్పిస్తూ నివారణలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. మోసపూరిత కాల్స్ మెసేజ్ లు వచ్చినప్పుడు విద్యార్థులు తమ తల్లిదండ్రులకు తప్పనిసరిగా 1930 సైబర్ టోల్ ఫ్రీ నెంబర్,సమాచారం అందించాలని తెలిపారు. సైబర్ నేరాలు,జరుగుతున్న మోసాల పట్ల విద్యార్థులు తమ తల్లిదండ్రులకు నేరుగా తెలియపరచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు


రోడ్డువైపు పెరిగిన పిచ్చిమొక్కలు

పరిగి రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 06): పరిగి మండల పరిధిలోని గడిసింగాపూర్ నుండి ఇబ్రహీంపూర్ వెళ్లే ప్రధాన రహదారిలో రోడ్డు ఇరువైపులా పిచ్చి మొక్కలు దర్శనమిస్తున్నాయి. వాహనచోదకులకు రోడ్ల మలుపులు గుర్తించక ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ పిచ్చి మొక్కలు తొలగించాల్సిన పంచాయతీ శాఖ, రోడ్లు భవనాల శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో రోడ్లపై ప్రయాణించే వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు రోడ్లకు ఇరువైపులా పిచ్చి (గడ్డి)మొక్కలుభారీగా పెరిగాయి వీటికి తోడు మూలమాపులు ఉండడంతో ఎదురెదురుగా వస్తున్న వాహనాలు కనిపించక ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందని వాహనదారులు వాపోతున్నారు. ఒకవైపు పిచ్చి మొక్కలు, మూలమలుపు మరోవైపు గుంతలు పడ్డ రోడ్లు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ఈ సంవత్సరం పిచ్చి మొక్కలను తొలగించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని వాహన చోదకులు, పాదచారులు ఆరోపిస్తున్నారు. రోడ్లు మరమ్మతులు చేయకపోవడంతో వాహనచోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రమాదం జరిగే వరకు చూడకుండా ముందస్తు చర్యల్లో భాగంగా సంబంధిత శాఖ అధికారులు స్పందించి ప్రమాదకరంగా మారిన పిచ్చి మొక్కలను, రోడ్డు గుంతలను మరమ్మత్తులు చేయించాలని వాహనదారులు, పాదచారులు కోరుతున్నారు.

# సోషల్ మీడియా విభాగం కాంగ్రెస్ పార్టీకి వెన్నుముక లాంటిది

### టీపిసిసి రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి చామల రఘుపతి రెడ్డి




వికారాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 06): వికారాబాద్ నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ సోషల్ మీడియా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాచామల రఘుపతి రెడ్డి హాజరై మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీకి సోషల్ మీడియా వెన్నుముక లాంటిదని అన్నారు. అంతేకాకుండా కష్ట పడి పని చేసే వారికి తగిన ప్రాధాన్యం ఉంటుందని అన్నారు. ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు తెలిసే విధంగా విస్తృతంగ సోషల్ మీడియా లో ప్రచారం చేయాలని అన్నారు.అదేవిధంగా సోషల్ మీడియా లో పనిచేసే వారికి పార్టీలో మరియు ప్రభుత్వంలో భవిష్యత్ లో వారికి స్థాయిని బట్టి సముచిత స్థానం కల్పించేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఇటీవలే అనారోగ్యంతో స్వర్గస్తులైన కీర్తి శేషులు నర్సింలు(కోటపల్లి మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్)గారికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్,కో కో ఆర్డినేటర్ సిద్ధునూరి యాదగిరి, టౌన్ కో ఆర్డినేటర్ విజయ్ మండల కో ఆర్డినేటర్లు సిద్దయ్య ,నందు,శ్రీకాంత్, నరేందర్ భరత్,వెంకట్, తులసీదాస్, అశ్రఫ్ అలి, మహేందర్ మరియు గ్రామ కో ఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకట రవణ

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (నవంబర్ 06): మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల వాటికి బానిసై జీవితాన్ని, కుటుంబాన్ని, సమాజాన్ని నాశనం చేసుకోవద్దని, మంచి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకట రవణ సూచించారు. బుధవారం డ్రగ్స్ తీసుకోవద్దు అనే పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత, ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలంటే క్రీడలు, సామాజిక కార్యక్రమాలు, ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడం వంటి కార్యక్రమాలు చేయాలని సూచించారు. ఇలాంటి అవగాహన అవగాహన కార్యక్రమాలు ప్రతి కలాశాలల్లో, పాఠశాలల్లో, గ్రామపంచాయతీ సమావేశాలలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, ఉప కేంద్రాలలో, సామాజిక ఆరోగ్య కేంద్రాలలో, జిల్లా ఆస్పత్రులలో అవగాహనా సదస్సులు నిర్వహించి, ప్రజలను, యువతను, విద్యార్థులను ఉత్తేజితులను చేయాలని వైద్యులకు, ఎంఎల్‌ఎచ్‌పి లకు, సూపర్వైజర్ లకు, మెడికల్, పారామెడికల్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం.

# సీసీ రోడ్డు పనులను పరిశీలించిన చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి


సీసీ రోడ్డు నిర్మాణ పనులు పరిశీలిస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(నవంబర్ 06) : పోచారం మున్సిపల్ పరిధి నారపల్లిలో నిర్మాణంలో ఉన్న సీసీ రోడ్డు పనులను బుధవారం పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి పరిశీలించారు. మున్సిపల్ పరిధి నారపల్లి బృందావన్ కాలనీలో దాదాపు రూ.10 లక్షల సాధారణ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కొండల్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి ఆదర్శంగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. పనుల్లో నాణ్యత లోపించకుండా పనులు పూర్తి చేయాలని సదరు గుత్తేదారుకు సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గొంగళ్ళ మహేష్ కురుమ, పోచారం మాజీ ఉపసర్పంచ్ ఆకిటి బాల్‌రెడ్డి, నాయకులు అబ్బవతిని నరిసింహ, సామల బుచ్చిరెడ్డి, అబ్బవతిని స్వామి, సురేష్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ దేవాలయం మరమత్తులకు రూ. 12 లక్షలు

- కర్ణాటక మాజీ మంత్రి
- దేవాదాయ శాఖ చైర్మన్ నవీన్ రెడ్డి వెల్లడి



తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 06): కర్ణాటక మాజీ మంత్రి అరవింద్ లింబావాలి సహకారంతో రేణుక ఎల్లమ్మ దేవాలయంలో లీకేజీలు మరియు గుడిలో ఉన్న మరమ్మత్తుల నిమిత్తమై 12 లక్షల రూపాయలను సాయం అందించినట్లు రేణుక ఎల్లమ్మ దేవాలయ శాఖ చైర్మన్ నవీన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గుడి పై కప్పులు కురవడంతో మరమ్మత్తుల పనులను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రాజు,గ్రామ నాయకులు శంషుద్దీన్, గుడి పూజారి పాల్గొన్నారు.

## డిసీఎమ్మెఎస్ ఆధ్వర్యంలో
# వరి కొనుగోలు కేంద్రలు ఏర్పాటు


కొనుగొలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం.

దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 06): దోమ మండలపరిధిలోని రాకొండ, దాదాపూర్, గ్రామంలో డీసీఎంస్ వారి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రలు ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి డిసిఎంఎస్ జిల్లా మేనేజర్, శ్యామ్ రెడ్డి. ఏఈఓ శ్రవణ్ కుమార్, పరిగి మేనేజర్ వెంకటయ్య ముదిరాజ్, పట్లోళ్ల రాఘవేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటయ్య, వెంకట్రాంరెడ్డి, సి శ్రీనివాస్, కొత్త చంద్రయ్య, లక్ష్మీకాంత్ రెడ్డి, వడ్ల సురేందర్, ఇమ్రాన్, బండి వెంకటయ్య,మాజీ సర్పంచ్ కృష్ణ,శేఖర్,రేషన్ డీలర్ వెంకటయ్య, మహమ్మద్ ఖాన్,వివిధ గ్రామానికి సంబంధించినటువంటి, రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దిర్సంపల్లిలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీడీవో మహేష్ బాబు



కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం.

దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 06): దోమ మండలపరిధిలోని లోబుధవారం నాడు పాలేపల్లి, అయినాపురు,బ్రాహ్మణపల్లి, కిష్టాపూర్, కొండాయిపల్లి, దిర్సంపల్లి గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించబడినవి. రైతులు పట్టా పాస్ పుస్తకాలు, బ్యాంక్ అకౌంట్ నెంబర్, ఏఈఓ పంటవేసిన ధృవీకరణ పత్రము, ఆధార్ కార్డు దానం కొనుగోలు కేంద్రానికి వచ్చి మీ యొక్క ధాన్యం టోకెన్ తీసుకోవాల్సిందిగా కోరడమైనది. ధాన్యం నెంబర్ వన్ ఉన్నట్లయితే రూ. 2, 320, మిగతా ధాన్యంకు రూ. 2, 300, మరియు సన్న వడ్లకు అదనంగా రూ. 500 కు ప్రభుత్వం నిర్ణయించారు. ఈ కార్యక్రమములో ఎంపిడిఓ మహేశ్ బాబు, మండలవ్యవసాయ అధికారి ప్రభాకర్ రావు, ఏపీఎం సురేష్, సీసీలు, పంచాయతీ కార్యదర్శులు, వివోఏలు, గ్రామ సంఘం అధ్యక్షులు, కమిటీ మెంబర్లు, గ్రామ పెద్దలు మహిళలు, ప్రజా ప్రతినిధులు తదితరులు గ్రామస్తులు పాల్గొనిన్నారు.

# ఓటరు జాబితాలో ఓట్ల తారుమారుపై ఫిర్యాదు
## విచారణ చేపట్టిన ఎంపీవో జైపాల్‌రెడ్డి


విచారణ చేపడుతున్న ఎంపీవో జైపాల్‌రెడ్డి

కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 6): ఓటరు జాబితాలో ఓ వార్డులోని ఓటర్లను మరో వార్డులోకి మార్చారంటూ గ్రామస్థులు ఆరోపించారు. గత నెల రోజుల క్రితం కొడంగల్ మండలంలోని ఉడిమేశ్వరం గ్రామంలో ఓటరు జాబితా సవరణలో పంచాయతీ కార్యదర్శి ఓ వార్డులోని ఓటర్లను మరో వార్డులోకి మార్చారంటూ గ్రామస్థులు జానకమ్మ, మాసప్ప, చంద్రశేఖర్, నవీన్‌కుమార్ తదితరులు ఆరోపించారు. ఈ విషయంపై ఇటీవలే జిల్లా కలెక్టర్, డీఎల్పీవోకు ఫిర్యాదు చేసినట్లు గ్రామస్థులు కె.శ్రీనివాస్, మాసప్ప, లక్ష్మప్ప, సాయిలు, నరేందర్, మహేశ్, జీ.మహేఊ, సయ్యద్ పాష, షఫీ, నాగమణి, సి.లక్ష్మప్ప, వడ్ల బ్రహ్మంచారి తదితరులు తెలిపారు. ఓటరు జాబితాపై ఫిర్యాదు మేరకు ఉన్నతాధికారుల ఆదేశానుసారం బుధవారం ఎంపీవో జైపాల్‌రెడ్డి విచారణ చేపట్టారు. పూర్తి స్థాయి విచారణతో నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు అందించనున్నట్లు ఆయన తెలిపారు.

# నేరస్థులకు శిక్ష పడే విధంగా పోలీస్ అధికారులు ఇన్వెస్టిగేషన్ చేయాలి

● పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు అండగా ఉండి న్యాయం అందించాలి ● మల్టీ జోన్ -2, ఐజి వి. సత్యనారాయణ
● నవాబ్ పేట పిఎస్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఐజి


మొక్కలు నాటుతున్న ఐజిపి సత్యనారాయణ

నవాబ్‌పేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 06)ః నేరస్థులకు శిక్ష పడే విధంగా పోలీస్ అధికారులు ఇన్వెస్టిగేషన్ చేయాలని మల్టీ జోన్ -2, ఐజిపి సత్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి పుష్ప గుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎటువంటి ఫైల్ పెండింగ్‌లో పెట్టరాదని ప్రతి కేసులోని నేరస్థునికి శిక్ష పడేవిదంగా చర్యలు తీసుకోవాలని, ఇన్వెస్టిగేషన్ అధికారి క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ చేయాలని నేరస్థులు ఎట్టి పరిస్థితుల్లో తప్పించుకోకూడదని తెలియజేశారు. కేసుల ఛేదనలో మంచి ప్రతిభ కనబరుస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకోరవలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుల పట్ల ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా వెంటనే న్యాయం అందించి, జిల్లాలో ప్రజలకు పోలీస్ వ్యవస్థ పట్ల నమ్మకం కలిగించాలని అన్నారు.పోలీసులు ప్రజలకు మరింత చేరువ కావాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు.

పోలీస్ శాఖలో అమలు పరుస్తున్న వర్టికల్స్ ను సమర్థవంతంగా అమలు చేయాలని, ప్రతి ఒక్క పోలీసు సాంకేతికంగా పూర్తి అవగాహన కలిగి ఉండాలని, నూతన సాంకేతిక విషయాలపై ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏటువంటి నేరాలు జరగకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించుకొని దానికి అనుగుణంగా పెట్రోలింగ్ నిర్వహించాలని, ప్రతిరోజు వాహనాలు తనిఖీ చేయాలని బ్లూ కోల్ట్స్ , పెట్రోల్ కార్ విధులు నిర్వర్తించే వారు విజిబుల్ పోలీసింగ్ చేయాలని ప్రతి రోజు పెట్రోలింగ్ చేస్తూ ఉండాలని ఎవరైనా అనుమానాస్పదంగా ఉంటే తనిఖీలు నిర్వహించాలని సూచించారు. అక్రమ వ్యాపారాలు చేసే వారిపై నిఘా ఏర్పాటు చేయాలని,



రికార్డులను తనిఖీ చేస్తున్న దృశ్యం

సమస్యలు సృష్టించే వారిపట్ల కఠినంగా వ్యవహరిం చాలని అవసరమైతే రౌడీ సీట్స్ ఓపెన్ చేయాలని తెలిపారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ప్రజలకు కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా, సామాజిక రుగ్మతలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు, ఆత్మహత్యలు,సైబర్ నేరాలు జరగకుండా ప్రజలలో అవగాహన పెంచాలని ఐజిమ గారు తెలియజేయడం జరిగింది.ఐజిర గారు పోలీస్ అధికారులు, సిబ్బందితో మాట్లాడుతూ సిబ్బందికి కావాల్సిన సదుపాయాలను సమకూర్చాలని, పోలీస్ స్టేషన్ పరిసలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అలాగే సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమం లో జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, మోమిన్ పేట్ ఇన్స్పెక్టర్, నవాబ్ పేట్ ఎస్ఐ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


గౌరవ వందనం స్వీకరిస్తున్న దృశ్యం.

# కాంగ్రెస్ దమ్మున్న పార్టీ...

● కులగణన చారిత్రాత్మక నిర్ణయం ● జనాభా ప్రాతిపాదికన అందరికీ సమాన హక్కు ● ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 06) : సాహసోపేత నిర్ణయాలను తీసుకోవడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని, ప్రజలకు ఉపయోగకరమైన అంశాలకై ధైర్యంతో ముందుకు పోయే నాయకులు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారని ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలో సమగ్ర ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫరూఖ్‌నగర్‌లోని షాదీఖానాలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జనాభా ప్రాతిపాదికన అందరికీ సమన్యాయం జరగాలంటే కులగణన ఎంతో అవసరమన్నారు. ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలు, రాజకీయ రంగంలో రిజర్వేషన్లు వంటి అంశాల్లో కేటాయింపులు ఏ విధంగా ఉండాలో ఈ సమగ్ర సర్వే ద్వారా బయట పడుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఉన్నత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అయినప్పటికీ అందరికీ సమాన హక్కు ఉండాలనే ఆశయంతో రాహుల్‌గాంధీ సూచన మేరకు పెద్ద ఎత్తున కులగణన కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. సామాజిక వర్గాల పరంగా జనాభాలో తక్కువ శాతం ఉన్నవారు మాత్రమే రాజ్యాధికారాన్ని ఏలుతున్నారని, అందరికీ సమాన అవకాశాలు రావాలంటే వారి జనాభా శాతం కూడా తెలియాలన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు అవుతున్నా గ్రామాల్లో ఇంకా కులవివక్ష కొనసాగుతుందన్నారు. కులాల మధ్య అసమానతలు ఉన్నాయని, రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా భారీ తేడా కూడా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, కమిషనర్ చీమ వెంకన్న, ప్రత్యేకాధికారి రామారావు, కౌన్సిలర్లు శ్రావణి, పిల్లి శారద, కృష్ణవేణి, సర్వర్‌పాష, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అలీఖాన్ బాబర్, కొంకళ్ల చెన్నయ్య, జమృద్‌ఖాన్, శ్రీకాంత్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, మురళీ మోహన్ (అప్పి), నలమోని శ్రీధర్, అగ్గనూరు బస్వం, ఇబ్రహీం, చంద్రశేఖర్, దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరు సర్వేలో భాగస్వామ్యం కావాలి

● కులగణనతో బీసీలకు సమన్యాయం
● ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి
● ఆరుట్లలో కులగణన సర్వే ప్రారంభం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 06) : అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరగాలనే సమగ్ర కుటుంబ కులగణన సర్వే నిర్వహిస్తున్నామని, ఇందులో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని ఆరుట్ల గ్రామంలో కులగణన సర్వేను ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హజరై ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకుపోతుందన్నారు. అందరికీ సమన్యాయం జరగాలని రాష్ట్రంలో కులగణన చేపడుతున్నామని తెలిపారు. సర్వేతో ప్రజల ఆర్థిక స్థితిగతులు తెలుసుకొని ప్రభుత్వం వారికి కావాల్సిన పథకాలను అందజేస్తుందన్నారు. బీసీ కులగణన, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ద్వారా మన రాష్ట్రం దేశానికి దిక్సూచిగా మారబోతుందన్నారు. కులగణనతో ప్రధానంగా బీసీ వర్గాలకు సముచిత న్యాయం జరుగుతుందని తెలిపారు. కులగణన సర్వేలో ప్రజలు భాగస్వాములై అధికారులకు వాస్తవ సమాచారం ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం బోడకొండలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. అదే విధంగా ఈ నెల 15 నుండి ప్రారంభమయ్యే బుగ్గ జాతర ఉత్సవాల సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బదులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మెన్ చిలుక మధుసూదన్ రెడ్డి, మంచాల పిఏసిఎస్ చైర్మెన్ హన్మంత్ రెడ్డి, ఎంపీడీవో బాలశంకర్, తహసీల్దార్ ఎంవివి ప్రసాద్, ఎంపీవో ఉమారాణి, ఏసీపీ కెవిపి రాజు, సీఐ ఎ మధు, వివిధ శాఖల అధికారులు, మాజీ సర్పంచ్‌లు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి, అనంగళ్ల యాదయ్య, చీమల జంగయ్య యాదవ్, సుంకరి పాండరీ నాథ్, మాజీ ఎంపీటీసీలు కావలి శ్రీనివాస్ ముదిరాజ్, ఎడ్మ నరేందర్ రెడ్డి, జయానందం, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలను సత్వరమే ప్రారంభించాలి

● జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిది, మేజర్‌న్యూస్ (నవంబర్ 06)ః జిల్లాలో వరి కొనుగోలు కేంద్రాలను సత్వరమే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. 2024-25 సీజన్ కు సంబంధించిన వరి కొనుగోలుపై బుధవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ లో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జిల్లా వ్యాప్తంగా వరిని కొనుగోలు చేసేందుకు వీలుగా 126 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రైతులు పండించిన ధాన్యం గ్రేడ్- ఏ రకానికి 2320 రూపాయలు, సాధారణ రకానికి 2300 రూపాయలు అదే విధంగా సన్న రకం ధాన్యానికి అదనంగా 500 రూపాయలు చెల్లించుటకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. 126 వరి కొనుగోలు కేంద్రాలకు గాను 34 ఐకెపి, 61 పిఏసిఎస్, 31 డీసీఎంఎస్ ఏజెన్సీల ద్వారా 108 కేంద్రాల్లో దొడ్డు రకం వరి ధాన్యం, 18 కేంద్రాల్లో సన్న రకం వరి ధాన్యం కొనుగోలు చేసేందుకు నిర్ణయించడం జరిగిందని ఆయన తెలిపారు. రైతులు ఆరబెట్టిన, చెత్త, తేమ లేకుండా ధాన్యము కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చే విధంగా రైతులకు సూచించాలని ఆయన తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలతో పాటు గోనె సంచులను అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. కేంద్రాల్లో రైతులందరూ రైస్ మిల్లర్లతో అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయంతో ఉంటూ వరి కొనుగోలును వేగవంతం చేస్తూ, ఎప్పటికప్పుడు ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు చేరే విధంగా వాహనాలు ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల అధికారి మోహన్ బాబు, జిల్లా మేనేజర్ విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి లు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న అధికారులు

# ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి, కోటి రూపాయలతో ట్రంక్ లైన్ పనులకు శంకుస్థాపన చేసిన కోశికె ఐల్లయ్య



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( నవంబర్ 06 ) :ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్, 22వ వార్డు కౌన్సిలర్ కోశికె ఐలయ్య అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని రాజ్ రజింత్ ప్రైమ్ హెూమ్స్ కాలనీ, నవభారత్ కాలనీ, ప్రగతి నగర్ కాలనీ ఫేస్ 3, సాయి ప్రియ నగర్ కాలనీ, వెంకటేశ్వర నగర్ కాలనీ, ఇందిరమ్మ కాలనీల మధ్య ఉన్న ప్రధాన మురుగు నీటి సమస్యను పరిష్కరించడానికి కోటి రూపాయల నిధులతో ట్రంక్ లైన్ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, మున్సిపాలిటీ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డిల సహకారంతో తుర్కయంజాల్ మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రతి వార్డు పరిధిలోని కాలనీలలో ప్రజల సమస్యలు తెలుసుకొని ఎప్పటికప్పుడు పరిష్కారం చూపుతున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్ నాయక్, రాజు నాయక్, డాక్టర్ రాగ్యా నాయక్, వెంకటేష్ యాదవ్, వివిధ కాలనీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ

● పిఎసిఎస్ చైర్మన్ కనుకం మొగులయ్య

● ఎమ్మార్పీఎస్ ధర్మ యుద్ధం మహాసభకు బయలు దేరిన మండల ఎమ్మార్పీఎస్ నాయకులు

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (నవంబర్ 06)ఎమ్మార్పీఎస్ పోరాట ఫలితంగా ఎస్సీ వర్గీకరణ సాధ్యమవుతుందని పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య అన్నారు. బుధవారం పట్టణంలోని తుక్కుగూడ లో జరిగే మాదిగల ధర్మ యుద్ధం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మహాసభకు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వై.రాములు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నాగని వెంకట్రాములు మాదిగ, మండల ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి కొమ్ము శ్రీనివాస్ మాదిగ ,అధికార ప్రతినిధి బొంరెడ్డి పల్లి మొగులయ్య మాదిగ, ఆధ్వర్యంలో వాహనాలలో తరలి వెళ్తున్న వారికి కనకం మోగులయ్య జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దళిత యువశక్తి యువజన సంఘం మాజీ మండల అధ్యక్షులు తుప్పలి వెంకటేష్, గజ్జి లక్ష్మయ్య, మండల దళిత యువశక్తి యోజన సంఘం కోశాధికారి శివని చుక్కయ్య, దళిత యువశక్తి యువజన సంఘం కుల్కచర్ల గ్రామ మాజీ అధ్యక్షులు జట్టిగల వెంకటయ్య, ఎమ్మార్పీఎస్ కుల్కచర్ల మండల మాజీ



ధర్మ యుద్ధ మహాసభకు బయలుదేరి వెళుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

అధ్యక్షులు నాగని బుచ్చయ్య, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ కామునిపల్లి వెంకటయ్య, ఎమ్మార్పీఎస్ యువ నాయకులు సాల్విడ్ ల్యాగల లాలు, ఎమ్మార్పీఎస్ కుల్కచర్ల ఉపాధ్యక్షులు బక్కని ఆనంద్ కుమార్, పుట్టపహడ్ రాములు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దగ్గుల సురేష్, యువ నాయకులు బక్కని రాములు, బొమ్మిరెడ్డి పల్లి మాజీ సర్పంచ్ కృష్ణయ్య, శివని సురేష్, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప మాల ధరించిన భక్తులు



పాంబండపై అయ్యప్పమాలను ధరించిన అయ్యప్ప స్వాములు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 06)ః కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల పాంబండ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం అయ్యప్ప స్వాముల మాలాధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహబూబ్ నగర్ ఈశ్వర్ గురుస్వామి అయ్యప్ప స్వాములకు మాలాధారణ చేశారు. ముందుగా రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అయ్యప్పస్వామి భక్తులు మాలాధారణ చేసుకున్నారు. 41 రోజుల పాటు నియమనిష్టలో అయ్యప్పస్వామి దీక్షను చేపట్టి ఇరుముడులతో శభరిమలై వెళ్లుతారు. దీనికి గాను కుల్కచర్ల మండల కేంద్రంలోని అయ్యప్పకొండ నెల కొన్న మణికంఠ స్వామికి ప్రతి రోజు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. డిసెంబర్ 18న స్వామివారి దేవాలయ వార్షికోత్సవం సందర్భంగా మహాపడిపూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అయ్యప్ప మాల దీక్ష చేపట్టిన వారిలో అయ్యప్ప సేవా సమితి గురు స్వాములు పట్లోల్ల వెంకట్రామిరెడ్డి, మాలె రాములు గౌడ్, కలకొండ చంద్రశేఖర్ (చందు), గున్నె గణేష్, కన్నె స్వామి ఎం.నందు తదితరులు పాల్గొన్నారు.

# మొదలైన సమగ్ర కుటుంబ సర్వే

● మొదటి విడత యజమానులు గుర్తింపు

● సర్వే పరిశీలించిన ఎంపీడీవో విశ్వప్రసాద్



తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 06)ః రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే బుధవారం ప్రారంభమైంది. తాండూరులోని 33 గ్రామ పంచాయతీల్లో 102 మంది ఎన్యూమరేటర్లు, 11 మంది సూపర్వైజర్లతో సర్వే కొనసాగు తుంది. ఒక్కో ఎన్యూమరేటర్లకు 175 ఇళ్లు సర్వే చేయాల్సి ఉంది. ప్రస్తుతం మూడు రోజులపాటు గ్రామాల్లో ఇంటి యజమాని గురి0పు సర్వే చేస్తున్నారు. గ్రామాల్లో ఎన్ని కుటుంబాలు ఉన్నాయి అని తెలుసుకుని ఆ ఇంటిపై యజమాని ధృవీకరణ స్టిక్కర్ అతికి స్తున్నారు. బుధవారం పలు గ్రామాల్లో సర్వేను ఎంపీడీవో విశ్వప్రసాద్ పర్యటించారు. సర్వేకు గ్రామ ప్రజలు సహకరించాలని ఆయ న కోరారు. పంచాయతీ కార్యదర్శులు ర వి, ఫక్రోజీ, వీరప్పలు గ్రామంలో ఇంటింటికి తిరిగి స్టిక్కర్లు అతికించారు. సర్వేకు ప్రతి కుటుంబ సభ్యులు సహకరించాలని వారు గ్రామస్తులను కోరారు. సర్వేలో అధికారులు అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇవ్వాలని వారు కోరారు.

# వరి ధాన్యానికి మద్దతు ధర పొందాలి

రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డి



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ తదితరులు

కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 6): రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోకుండా ప్రభుత్వ మద్దతు ధర కేంద్రాల్లో విక్రయించాలని రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డి అన్నారు. బుధవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కొడంగల్ మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం బోనస్‌తో ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహిస్తుండటంతో ప్రతీ రైతు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించుకోవాలన్నారు. ప్రభుత్వం రైతులకు అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కటకం శివకుమార్‌గుప్త, మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్యగౌడ్, తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, వ్యవసాయ శాఖ అధికారిణి లావణ్య, పీఏసీఎస్ డైరెక్టర్ ఎల్లమ్మ, కౌన్సిలర్ రమేశ్, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులను ప్రజలు వినియోగించుకోవాలి

● పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(నవంబర్ 06) : ప్రభుత్వ ఆసుపత్రులను ప్రజలు వినియోగించుకుని లబ్దిపొందాలని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి కొర్రెముల గ్రామంలోని ప్రాధమిక ఆరోగ్య ఉప కేంద్రంలో బుధవారం జరిగిన పూజ కార్యక్రమంలో పాల్గొని రోగులకు అందించే సేవలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. కొర్రెముల ప్రభుత్వ ఆసుపత్రి గతంలో ప్రారంభమైనప్పటికి ఈ రోజు నుండి అందిస్తున్న వైద్య సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకుని లబ్ది పొందాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శోభన, డాక్టర్ సౌమ్య, కౌన్సిలర్ గొంగళ్ళ మహేష్ కురుమ, శానిటర్ ఇన్‌స్పెక్టర్ వాణి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మొక్కను నాటుతున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

# సీనియర్ అసిస్టెంట్ జె.లలిత్ మెహన్‌కి ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ నివాళులు

● రోడ్డు భద్రతపై అవగాహన



జె.లలిత్ మోహన్‌కి నివాళులు అర్పిస్తున్న ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 06)ః మేడ్చల్ జిల్లా విధ్యా శాఖ అధికారి కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న జె.లలిత్ మెహన్, గత సెప్టెంబర్ నెలలో రోడ్డు ప్రమాదానికి గుర్రై, మంగళవారం ఉదయం మరణించారు. వారి స్మృతిలో బుధవారం రోజు ప్రజావాణి హాల్‌లో నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ వారు లలిత్ మెహన్ గారి సేవలను కొనియాడుతూ రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా, రోడ్డు ప్రయాణ సమయంలో ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. టూ వీలర్ వాహనచోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ కట్టుకోవాలని ప్రత్యేకంగా పిలుపునిచ్చారు. మొబైల్ ఫోన్ వినియోగిస్తూ లేదా చూసుకుంటూ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమని, వేగం కన్నా ప్రాణం మిన్న అని సూచించారు. డ్రైవింగ్ చేసే సమయంలో దృష్టి పూర్తిగా రోడ్డు మీదే ఉండాలని, ప్రశాంతంగా ఉండి, వేగాన్ని నియంత్రించుకుంటూ, నిదానంగా ప్రయాణించాలనే సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో డిఇఓ ఐ.విజయ కుమారి, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఎల్. రాంమోహన్, ఐడిఓసి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 06)ః మండల కేంద్రంలోని అయ్యప్ప కాటన్ మిల్లులో ఏర్పాటుచేసిన భారత ప్రభుత్వ సంస్థ ద్వారా సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని బుధవారం మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రానికి తేమ తక్కువగా ఉండి చెత్త చెదారం లేని నాణ్యత గల పత్తిని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలన్నారు. రైతులు దళారులకు పత్తిని విక్రయించి మోసపోవద్దని తెలిపారు. ప్రభుత్వం పత్తికి మద్దతు ధరను7521కి కల్పిస్తుంది అన్నారు. రైతులు ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ప్రభుత్వ సంస్థకు విక్రయించి లాభం పొందాలని ఆయన రైతులకు సూచించారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని నేరుగా ప్రభుత్వం నిర్ణయించిన ధరకు కొనుగోలు కేంద్రానికి వచ్చి విక్రయించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెం రాములు యాదవ్ మర్పల్లిమార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మలేష్ యాదవ్, మర్పల్లి మోమిన్ పేట బంట్వం మండల పార్టీ అధ్యక్షులు సురేష్ యాదవ్, శంకర్ యాదవ్, పోచారం వెంకటేశం, సిరాజుద్దీన్, మానయ్య, వెంకటయ్య, సుభాష్ గౌడ్, డైరెక్టర్‌లు బంటు వెంకటేశం, రవీందర్‌రెడ్డి, నరేందర్ రెడ్డి, మోమిన్ పేట పిఎసిఎస్ చైర్మన్ బండ విష్ణువర్ధన్ రెడ్డి, సురేందర్ ఏ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర సర్వే కార్యక్రమంను పరిశీలించిన ఎంపిడిఓ మహేశ్ బాబు



దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 06)ః సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) లో భాగంగా ఇండ్లను గుర్తించి అట్టి ఇండ్లకు స్టిక్కరింగ్ చేయుటకు ఎనుమారటర్ లుగా 94 మంది టీచర్లలను 36 గ్రామ పంచాయతీలలో 11137 ఇండ్లను సర్వే చేయుటకు బుధవారం నుంచి ప్రారంభించరు. అట్టి సర్వే ను దిర్సంపల్లి గ్రామంలో పరిశీలిం చటం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎంపీవో సోమలింగం, మండలంలోని ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హిమాలయ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో షార్ట్ సర్క్యూట్...?

★భారీగా ఎగిసి పడుతున్న మంటలు.. నేలమట్టమైన పరిశ్రమ

★మంటలను అధుపు చేసేందుకు శ్రమిస్తున్న ఫైర్ సిబ్బంది

★ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదంటున్న స్థానికులు





నందిగామ, మేజర్‌న్యూస్ (నవంబర్ 06): నందిగామ మండల పరిధిలోని హిమాలయ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ (కంసన్) పరిశ్రమలో మంగళవారం అర్ధరాత్రి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. పరిశ్రమలో నూతనంగా ఏర్పాటుచేసిన ఒక షెడ్డులో భారీ మంటలు ఎగిసిపడుతూ అందరూ చూస్తుండగానే క్షణాల్లో పూర్తిగా నేలమట్టం అయిపోయింది. కాగా ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని స్థానికులు, ప్రత్యక్ష సాక్షులు తెలపడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదానికి షార్ట్ సర్క్యూటే కారణమై ఉంటుందని భావిస్తున్నారు.సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది హుటాహుటినా సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అధుపు చేసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. పరిశ్రమలోని మరో షెడ్డుకు మంటలు వ్యాపించకుండా బుధవారం సాయంత్రం వరకు కూడ ప్రయత్నిస్తు ఉన్నారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సీసీ రోడ్లు పనులను పరిశీలించిన మేయర్ పారిజాత రెడ్డి




బాలాపూర్ మేజర్ న్యూస్( నవంబర్ 06):31వ డివిజన్ బాలాజీ నగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన మేయర్ పారిజాత రెడ్డి. మహేశ్వరం నియోజకవర్గం లోనీ బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 31 డివిజన్ బాలాజీ నగర్ కాలనీ సిసి రోడ్ల నిర్మాణ పనులను బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, కొండా శ్రవణ్ కుమార్ యాదవ్, శ్యాంసుందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, సురేష్ రాజకుమార్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## దీపావళి పండుగ సదర్ సమ్మేళన కార్యక్రమానికి ఆహ్వానం



బాలాపూర్ మేజర్ న్యూస్( నవంబర్ 06):ఈనెల 9వ తేదీ సాయంత్రం అఖిల భారత యాదవ్ మహాసభ కందుకూరు మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి దీపావళి పండుగ సదర్ సమ్మేళన కార్యక్రమానికి విచ్చేయవలసిందిగా అఖిల భారత యాదవ్ మహాసభ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల అధ్యక్షులు పసుపుల పర్వతాలు యాదవ్, కందుకూరు మండల యాదవ్ సంఘం పెద్దలు నల్ల రామకృష్ణ యాదవ్, బర్ల హనుమంతు యాదవ్, పాల జనార్దన్ యాదవ్, సాటు మైసయ్య యాదవ్, బట్టు ఆంజనేయులు యాదవ్, నర్ల లింగమ్మ యాదవ్, కడారి శివశంకర్ యాదవ్, మరల రాములు యాదవ్, తదితరులు యువకులు పాల్గొన్నారు.

# 8న ఆమనగల్లులో రక్తదాన శిబిరం

★శిబిరానికి సంబంధించిన వాల్‌పోస్టర్ ఆవిష్కరించిన కాంగ్రెస్ నాయకులు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్(నవంబర్ 06): తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదినంను పురస్కరించుకొని ఈనెల 8న ఆమనగల్లు పట్టణంలో రక్తదాన శిబిరం ఏర్పాటుచేస్తున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షులు తెల్గమల్ల జగన్, మాజీ అధ్యక్షులు మండ్లీ రాములు తెలిపారు. స్థానిక శ్రీలక్ష్మి గార్డెన్ ఫంక్షన్‌హాల్లో రెడ్ క్రాస్ సొసైటీ, లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్లు వారి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేస్తున్న ఈ శిబిరానికి మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆరోగ్యవంతులైన యువతీ యువకులు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈమేరకు రక్తదాన శిబిరంకు సంబంధించి రూపొందించిన ప్రచార వాల్‌పోస్టర్‌లను బుధవారం ఆమనగల్లు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులతో కలిసి మండ్లీ రాములు, జగన్‌లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వస్పుల మానయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎం.ఎ ఖలీల్, అబ్దుల్ ఖాదర్, నాయకులు కృష్ణ నాయక్, వస్పుల శ్రీశైలం, అలీం, శ్రీనివాస్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజశేఖర్, పట్టణ అధ్యక్షులు వస్పుల శ్రీకాంత్, కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు కాలే మల్లయ్య, కరీమ్, ఫరీద్, మహేష్, శేఖర్‌గౌడ్, నాజర్, ఫిరోజ్, వీరాసింగ్, కృష్ణ, శిరీష్, జలాల్, చంద్రు, రహీం, మల్లేష్, హరిలాల్, రఘు, గౌస్, శివ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీని పరిశీలించిన మహేశ్వరం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు



బాలాపూర్ మేజర్ న్యూస్( నవంబర్ 06):మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ అంగన్వాడిని మహేశ్వరం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోయపల్లి రాఘువేందర్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దిండు శ్రీనివాస్ గౌడ్ తదితరులు పరిశీలించారు. గర్భిణీ స్త్రీలకు పోషక ఆహారాల గురించి, చిన్నపిల్లల తల్లులకు అనుబంధ ఆహారం గురించి సరైన సమయంలో సరైన టీకాలు అందిస్తున్నారా లేదని తెలుసుకున్నారు.

# మహిళాభ్యుధయానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత

**– షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



నందిగామ, మేజర్‌న్యూస్ (నవంబర్ 06): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారద్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళాభ్యుధయానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వరంగసంస్థల చైర్మన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మహిళలకు బ్యాంకుల అనుసంధానంతోనే కాకుండ బ్యాంకులతో నిమిత్తం లేకుండ కోట్ల రూపాయల రుణాలు మంజూరు చేయడమే కాకుండ మహిళలంతా స్వశక్తితో ఎదిగేందుకు వివిధ సంక్షేమ పథకాలకు రూపకల్పన చేసినట్లు ఆయన వివరించారు. నందిగామ మండలం రంగాపూర్ గ్రామంలో బుధవారం కాంగ్రెస్ నాయకుడు ఆకుల జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో జరిగిన సమగ్ర కుటుంబ కులగణన సర్వేకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు మహిళలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మా ఆశీర్వదించాలని, మీ చలువతోనే ఎమ్మెల్యేనైనట్లు సవినయంగా చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హత ఉన్న నిరుపేద మహిళలందరికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేస్తుందని, కులగణన సమగ్ర సర్వేను ప్రజలంతా విజయవంతం చేయాలని వీర్లపల్లి కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే వివరాలు నమోదు చేసుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్




రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్ )ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కుటుంబ సర్వేలో భాగంగా బుధవారం ఉదయం మైలార్దేవపల్లి లోని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసం లో కమీషనర్ రవి కుమార్ ఇన్యూమీరేటర్ లకు ఎమ్మెల్యే తన కుటుంబ వివరాలు నమోదు చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం కుటుంబ సర్వే ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతుందని సామాజిక,రాజకీయ కుల గణనలో అందరూ పాల్గొని తమ వివరాలను నమోదు చేయించుకోవాలని అని అన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివి

**కౌన్సిలర్ మేతరి అనురాధ దర్శన్**

తుర్కయంజాల్, మేజర్ న్యూస్, ( నవంబర్ 06) : పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివని తుర్కయంజాల్ మున్సిపాలిటీ 10వ వార్డ్ కౌన్సిలర్ మేతరి అనురాధ దర్శన్ పేర్కొన్నారు. దీపావళి పండుగ పురస్కరించుకొని బుధవారం అనురాధ దర్శన్ తమ సొంత ఖర్చుతో మున్సిపాలిటీ సిబ్బందికి దుస్తులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అనురాధ దర్శన్ మాట్లాడుతూ వార్డులోని కాలనీల ప్రజలకు ఇంటి పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతను కల్పించే పారిశుద్ధ్య సిబ్బంది ఆరోగ్యం పట్ల తగు శ్రద్ధ వహించాలని సూచించారు.

# భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలించిన కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్



గండిపేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 06):ప్రజలకు మౌలిక వసతులను కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని కార్పొరేటర్ వెల్లడించారు. బుధవారంబండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7 వ వాడు పరిధిలోని పి –టి కాలనీ బి బ్లాక్ లో 31 లక్షల రూపాయల నిధులతో డ్రైనేజీ పైప్ లైన్ పనులను చేయించడం జరుగుతుందని అన్నారు. పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం



కడ్తాల్, మేజర్‌న్యూస్(నవంబర్ 06): కడ్తాల్ మండల కేంద్రంలో మంగళవారం సాయంత్రం మృతిచెందిన అశోక్ కుటుంబీకులతో పాటు మండల పరిధిలోని ఎక్వాయిపల్లి గ్రామంలో మృతిచెందిన ఏదుల అలివేలు కుటుంబాన్ని బుధవారం కడ్తాల్ తాజా మాజీ జడ్‌పిటిసి, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్‌నాయక్ పరామర్శించారు. ఈ సందర్భంగా కర్కల్‌పహాడ్ తాజా మాజీ ఎంపిటిసి సభ్యులు పాత్లావత్ లచ్చిరాంనాయక్, బిఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఆయా గ్రామాలకు చేరుకొని అశోక్, అలివేలు మృతదేహాలకు నివాళులర్పించారు. అనంతరం రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఒక్కో కుటుంబానికి 5వేల రూపాయలు చొప్పున రెండు కుటుంబాలకు 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎమ్‌సిమాజీ డైరెక్టర్ లాయక్‌అలీ, బిఆర్‌ఎస్ నాయకులు జోగు వీరయ్య, చందోజి, బిక్షపతి, వెంకటేష్, లక్ష్మణ్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# కోటపల్లి అభివృద్ధికి కృషి చేయండి

● తాండూరు ఎమ్మెల్యేను కలిసిన కోటపల్లి నాయకులు



కోటపల్లి అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యేను కలిసిన కోటపల్లి నాయకులు

కోటపల్లి మేజర్ న్యూస్ (నవంబర్ 06)ః కోటపల్లి అభివృద్ధికి అధిక నిధులు కేటాయించి అభివృద్ధికి కృషి చేయాలని తాండూరు ఎమ్మెల్యే బుయని మనోహర్ రెడ్డిని హైదరాబాదులోని ఆయన నివాసంలో కోటపల్లి నాయకులు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా కోటపల్లి మండల కేంద్రం తో పాటు మండల పరిధిలోని బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ సంఘాల అభివృద్ధికి చొరవ చూపాలని ఆయనను కోరారు. ఎందుకు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, కోటపల్లి మాజీ సర్పంచులు నక్కల విజయలక్ష్మి, శివానందం, మాజీ ఉపసర్పంచ్ రియాజ్, కోటపల్లి మత్స్యశాఖ మాజీ అధ్యక్షులు నక్కల బందయ్య,వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

● కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మన్నె శంకర్ యాదవ్



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్(నవంబర్ 06)ః ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నవారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఆసరాగా నిలుస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్నె శంకర్ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో సీఎం రిలీఫ్ ఫండ్ 12 చెక్కులను లబ్ధిదారులకు4 లక్షల76 వేల500 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదకరమైన వ్యాధులతో బాధపడుతూ.. ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందిన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ వస్తుందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అందుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి, సురేందర్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజుద్దీన్ మణెయ్య యాదవ్, సుభాష్ గౌడ్ ,బాగ్దద్ పటేల్, చంద్రన్న మల్లారెడ్డి, మహేందర్ చారి, ఏ రాజ్, ఈ వెంకటయ్యనాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన చెంగోల్ కాంగ్రెస్ యువ నాయకులు రాము...



తాండూర్ రూరల్ ,మేజర్ న్యూస్ (నవంబర్ 06):తాండూరు మండలం పరిధిలోని చెంగోల్ గ్రామంలో బుధవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ కాంగ్రెస్ యువ నాయకులు రాము ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ధాన్యం కొనుగోలు కేంద్రాల ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ధాన్యం కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

# ప్రజల దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ కొత్త డ్రామా...

**: బీజేపీ నేత ఏనుగు సుదర్శన్ రెడ్డి**



ఘట్‌కేసర్,మేజర్ న్యూస్(నవంబర్,06): ప్రజల దృష్టిని తప్పుదారి పట్టించేందుకు కాంగ్రెస్ పార్టీ కొత్త నాటకం మొదలుపెట్టిందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు ఘట్‌కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గోబెల్స్ ప్రచారాల ద్వారా ప్రజలను మోసం చేస్తూ, ముఖ్యమైన సమస్యల నుండి దృష్టి మళ్లించేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఆయన ఘట్‌కేసర్‌లో ప్రెస్ నోట్ విడుదల చేస్తూ, కాంగ్రెస్ పార్టీ మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను మోసం చేసే పనిలో ఉన్నారని చెప్పారు. గతంలో తెలంగాణలో కుటుంబ సర్వే నిర్వహించిన కెసిఆర్, ఇప్పుడు తన సొంత ప్రయోజనాల కోసం ప్రజల ఆస్తిపాస్తులపై ఆధిపత్యం కొనసాగిస్తున్నార ని విమర్శించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ కొత్తగా కులగణన పేరుతో ప్రజల ను మోసం చేసే ప్రయత్నంలో ఉందని అన్నారు.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ... కుల గణన పేరుతో సేకరించిన 33 పేజీల ప్రశ్నావళి ప్రజలకు మేలు చేసేందుకు కాదని, కేవలం ప్రజల్ని గందరగోళానికి గురి చేసే ప్రయత్నమేనని వ్యాఖ్యానించారు. కర్ణాటకలో కూడా ఇలాగే కులగణన జరిగింది కానీ దాని అమలు గురించి ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక, కులగణన పేరిట కొత్త డ్రామా సృష్టిస్తోందని విమర్శించారు. తెలంగాణలో ఆరు గ్యారంటీలు అందిస్తామని చెప్పిన హామీలను కూడా కాంగ్రెస్ అమలు చేయలేకపోతున్నదని, ఈ డ్రామాతో ప్రజలలో కొంతకాలం తమ ప్రాబల్యం కొనసాగించాలని ప్రయత్నిస్తోందని సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని, కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలను మోసం చేస్తుందని సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.

# విద్యాధికారి సేవలు అమోఘం

● మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు రాజిరెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 06)ః పంధొమ్మిది ఏళ్ళ పాటు దోమ మండల విద్యాధికారిగా హరిచేందర్ సేవలు అమోఘం అని దోమ మండలమాజీ సర్పంచుల సంగం అధ్యక్షులు కె రాజిరెడ్డి కొనియాడారు. బుధవారం దోమ లోని ఎస్‌జి గార్డెన్‌లో దోమ మండల విద్యాధికారి వెంకట్ మరియు ఉపాధ్యాయ సంఘాలు జరిపిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో రాజిరెడ్డి బదిలీ పై వెళ్లిన విద్యాధిది కారి హరి చందర్‌ను శాలువా పూల మాలతో సత్కరించి అయన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు కేశవులు, ప్రవీణ్, నరేందర్ రెడ్డి,చక్రం,సత్యనారాయణ, రాకం చెర్ల పెంటయ్య,పాల్గొన్నారు.

# యుఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక




ఎన్నికైన ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన యుఎస్ఎఫ్ఐ కమిటీ

కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 6): యుఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దీపక్ రెడ్డి, కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీశైలం ఆధ్వర్యంలో కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. కమిటీ అధ్యక్షుడిగా నందు, ఉపాధ్యక్షుడిగా నాగేశ్, కార్యదర్శిగా రామ క్రిష్ణ, మహేశ్, వెంకటేశ్, శివనంద, మహిళా అధ్యక్షురాలిగా వైష్ణవిగౌడ్, ఉపాధ్య క్షురాలిగా సౌమ్య, స్వాతి, స్వప్న, అమూల్య, పల్లవి, అక్షిత, శకుంతల, పూజ, లక్ష్మీ, ప్రియాంక, వినుస్యలను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ నాయకులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత



బషీరాబాద్ మేజర్ న్యూస్ (నవంబర్ 05)ః బషీరాబాద్ మండల పరిధిలో గురువారం ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్నట్లు బషీరాబాద్ పోలీసులకు సమాచారం అందింది. దామర్చేడ్ గ్రామానికి చెందిన కొనింటి మోహన్ కుమార్ తండ్రి మొగులప్ప, వయస్సు: 18 సంవత్సరాలు వ్యక్తి నవాంగీ గ్రామ శివారులోనీ కాగ్న నది నుండి, అక్రమంగా తన యొక్క ట్రాక్టర్ నంబర్ టిఎస్ 34 ఎ 3133లో అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా బషీరాబాద్ పోలీసులు పట్టుకొని విచారించారు. ఎలాంటి పత్రాలు లేకపోవడంతో పోలీసులు కేసు నమోదు చేసి ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

# సమగ్ర కుటుంబ సర్వే పారదర్శకతతో భవిష్యత్ బాట

● మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



కీసర, మేజర్ న్యూస్ (నవంబర్ 06):బుధవారం తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో నాగారం పురపాలక సంఘంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రివర్యులు, స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి హాజరై, మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రా రెడ్డితో కలిసి ఈ సర్వే ప్రారంభించారు. ఎస్‌వీ నగర్‌లోని ల్యాండ్ మార్క్ కన్వెన్షన్ హాల్ వద్ద ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఈ సర్వేలో, ప్రజలు ఎన్యుమరేటర్లకు వారి ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి, మున్సిపల్ ప్రత్యేక అధికారిణి చంద్రకళ (జిల్లా వ్యవసాయ శాఖ అధికారి), కౌన్సిలర్లు, మున్సిపల్ మేనేజర్ కె. చంద్రశేఖర్, డిప్యూటీ స్టాటిస్టిక్స్ ఆఫీసర్ అశోక్, స్థానిక నాయకులు, మరియు ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

## దమ్మాయిగూడలో సామాజిక, ఆర్థిక సర్వేను ప్రారంభించిన – ఎమ్మెల్యే మల్లారెడ్డి



కీసర,మేజర్ న్యూస్(నవంబర్,06):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే ఆధారిత "సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే" కార్యక్రమం, దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని ఓల్డ్ విలేజ్‌లో మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి చేతుల మీదుగా ప్రారంభం అయ్యింది. ఈ కార్యక్రమంలో మల్కాజ్ గిరి ఆర్డీవో టి.శ్యాం ప్రకాష్ స్టిక్కరింగ్ చేయుటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్, వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎ. నాగమణి, డి.ఇ.ఈ ఎస్. బాల మురళి, మేనేజర్ ఎ. వెంకటేశం, మల్కాజ్ గిరి ఆర్డీవో టి. శ్యాం ప్రకాష్ కౌన్సిలర్లు నాగయిపల్లి సుజాత, మంగల్ పురి వెంకటేష్, సంపన్ బోల్ స్వప్న, గోగుల సరిత, పాండాల అనురాధ, వసుపతి రమేష్ గౌడ్, రామారం శ్రీహరి గౌడ్, కో ఆప్షన్ సభ్యులు వహిదా బేగం, సర్వే సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్స్, మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమగ్ర సర్వే స్టిక్కరింగ్‌ను రెండు రోజుల్లో పూర్తిచేయాలి

– మండల ప్రత్యేక అధికారిణి ఆదిలక్ష్మి, నోడల్ అధికారి కుసుమమాధూరి





ఆమనగల్లు, మేజర్‌న్యూస్(నవంబర్ 06): రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు చేపడుతున్న సమగ్ర కులగణన, ఇంటింటి కుటుంబసర్వేకు సంబంధించి ఎన్యుమరేటర్లంతా తమకు కేటాయించబడ్డ జాబితా ప్రకారం ఇంటింటికి తిరిగి స్టిక్కరింగ్‌ను పూర్తిచేయాలని మండల ప్రత్యేక అధికారిణి ఆదిలక్ష్మి, మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి, సర్వే నోడల్ అధికారిణి కుసుమమాధూరిలు సూచించారు. ఈ మేరకు ఆమనగల్లు పట్టణంలోని రైతువేదిక, మండల పరిధిలోని రాంనుంతల పెద్దతాండ రైతువేదికల్లో బుధవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు ఎన్యుమరేటర్లకు సర్వేకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారిణి ఆదిలక్ష్మి, నోడల్ అధికారి కుసుమమాధూరిలు మాట్లాడుతూ ఎన్యుమరేటర్లంతా స్టిక్కరింగ్‌ను రెండు మూడు రోజుల్లో పూర్తిచేసిన అనంతరం సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ప్రారంభించాలన్నారు. ఆమనగల్లు రైతువేదికలో నిర్వహించిన కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి పెద్ది శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ కమీషనర్ వసంత, మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, కౌన్సిలర్లు చెక్కల లక్ష్మణ్, దుడ్డు కృష్ణ, ఎన్యుమరేటర్లు పాల్గొనగా రాంనుంతల పెద్ద తాండలో జరిగిన కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిణి ఆదిలక్ష్మి, తహసీల్దార్ సి.హెచ్ లలిత, ఎంపిడిఓ కుసుమమాధూరి, మండల వ్యవసాయాధికారి పి. శ్రీనివాస్‌గౌడ్, ఆర్.ఐ చెన్నకేశవులు, గ్రామస్థులు పంతునాయక్, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పర్యవేక్షించిన అధికారులు



మాడ్గుల, మేజర్‌న్యూస్(నవంబర్ 06): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమం బుధవారం మాడ్గుల మండల కేంద్రంలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా సర్వే కొరకు కేటాయించబడ్డ వివిధ శాఖల ఉద్యోగులతో కూడిన ఎన్యుమరేటర్లు ఇంటింటికి తిరిగి ప్రజల నుండి వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమాన్ని ఎంపిడిఓ పద్మావతి, మండల ప్రత్యేక అధికారి నర్సిరెడ్డి, మండల పంచాయతి అధికారి ఎన్. వేజన్న, ఎంఇఓ సర్దార్‌నాయక్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లు జరుగకుండ సర్వే సమర్ధవంతంగా నిర్వర్తించాలని ఎన్యుమరేటర్లకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశాకార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌గా సంద వెంకటేశ్వర్లు



షాద్‌నగర్ , మేజర్‌న్యూస్ (నవంబరు 06) : షాద్‌నగర్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌గా సంద వెంకటేశ్వర్లు బాధ్యతలు చేపట్టారు. సైబరాబాద్ సీపీ కార్యాలయంలో వీఆర్‌లో ఉన్న వెంకటేశ్వర్లును షాద్‌నగర్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. గతంలో ఇక్కడ పనిచేసిన డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ పి.డి. నాయుడు సీసీఎస్ మేడ్చల్ జోన్‌కు బదిలీ అయ్యారు.

## మృతుని కుటుంబానికి కాసు శ్రీనివాస్‌రెడ్డి సహకారం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (నవంబర్ 06) : మండల కేంద్రానికి చెందిన పెరుమాళ్ళ రమేష్ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. మృతుడు రమేష్‌కు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. రమేష్ మృతి వియం మండల కేంద్రానికి చెందిన యువ నాయకుడు పెరుమాండ్ల సురేష్ మృతుడు రమేష్ కుటుంబ ఆర్థిక పరిస్థితిని శతాబ్ది టౌన్ షిప్ మేనేజింగ్ డైరెక్టర్ కాసు శ్రీనివాస్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్ళగా వెంటనే స్పందించిన శతాబ్ది టౌన్ షిప్ మేనేజింగ్ డైరెక్టర్ కాసు శ్రీనివాస్ రెడ్డి బాదిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు తన వంతు సహకారంగా స్థానిక నాయకుల ద్వార 3వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెరుమాండ్ల వాసు, నారాయణ, సాయిబాబా, అశ్వ శ్రీను, మైసయ్య, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సర్వేకు సహకరించాలి : ఎంపీడీవో శైలజారెడ్డి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(నవంబరు6): మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామ పంచాయితిలలో సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కులకి గాను వచ్చిన వారికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎంపీడీవో శైలజారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని తుమ్మలూర్ గ్రామంలో సర్వేను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శైలజారెడ్డి మాట్లాడుతూ... ప్రతి రేషన్ కార్డు, ఇరత పత్రలను చూపించి సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజిరెడ్డిని కలిసిన కొంగరి లింగం



యాచారం, మేజర్ న్యూస్(నవంబర్ 6): ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులైన మొగుళ్ల రాజిరెడ్డి ని, బుధవారం నంది వనపర్తి కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకుడు కొంగరి లింగం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చని అందించారు. అనంతరం శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ... మెరుగైన భారతదేశం రూపు దిద్దుకోవడం కోసం ఐ ఎన్ టి యు సి సహకరిస్తుందని అన్నారు. ఆర్థిక వ్యవస్థ, సామాజిక న్యాయం, సంక్షేమం, భారతదేశ రక్షణ మిళితమై, ఐ ఎన్ టి యు సి పనిచేస్తుందని, తన మీద నమ్మకం ఉంచి, తెలంగాణ రాష్ట్ర ఐ ఎన్ టి యు సి ఉపాధ్యక్షులుగా నియమించినందుకు నేషనల్ కాంగ్రెస్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకు 'చెకుముకి'

★యుటీఎఫ్ నాయకులు జగన్నాథం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( నవంబర్ 06):విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకే చెకుముకి టాలెంట్ టెస్ట్‌ను నిర్వహిస్తున్నట్లు టీఎస్‌యుటీఎఫ్ నాయకులు జగన్నాథం అన్నారు. టీఎస్‌యుటీఎఫ్, జన విజ్ఞాన వేదిక సంయుక్తంగా నిర్వహిస్తున్న చెకుముకి టాలెంట్ టెస్ట్ గోడపత్రికను బుధవారం మండంలోని కందుకూరు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అంజయ్య, యుటీఎఫ్ నాయకులు కల్పన, డా.ఎడ్ల కల్లేష్, మండల నాయకులు కె.రవి,డా.జె.బుగ్గరాములు, సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులలో దాగిఉన్న ప్రోత్సహించడానికి కందుకూరు మండల కమిటీ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్‌ను విజయవంతం చేయాలన్నారు. పాఠశాల స్థాయి నవంబర్ 7 తేదిన నిర్వహించడం జరుగుతుందని, మండల,జిల్లా స్థాయిలలో నవంబర్ 21,28 తేదిలలో, రాష్ట్ర స్థాయి పోటీలు డిసెంబర్ 14,15,16 తేదిలలో ఆదిలాబాద్ జిల్లా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 8,9,10 తరగతుల విద్యార్థులు రాయించే విధంగా కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కుంటను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

★తాహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన సీపీఎం నాయకులు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( నవంబర్ 06): కందుకూరు మండలంలోని నేదునూరులో ఎర్రకుంటను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని మండల సీపీఎం పార్టీ కార్యదర్శి బుడ్డీరపు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం గ్రామస్తులతో కలిసి తాహసీల్దార్ గోపాల్‌కు మెమోరాండం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...మాజీ సర్పంచ్ మునగాల లింగారెడ్డి కబ్జా చేసి చుట్టు ఫెన్సింగ్ వేసి తన ఆధీనంలోకి తీసుకున్నాడని వారు ఆరోపించారు. పై చెరువులనుండి నీళ్ళు రాకుండా మట్టి పోసి ఇబ్బందులు పెడుతన్నారన్నారు. రియల్ ఎస్టేట్ కంపెనికి అప్పజెప్పి అధికారులతో కుమ్మక్కై కుంట చెరువుకు కూడా అనుమతి తెచ్చుకున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువును కాపాడాలన్నారు. ఒక వేళ స్పందించకుంటే సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మిద్దె యాదయ్య, బొర్ర సురేష్, నాగన్న శ్రీహరి, నర్సింహ, భిక్షపతి, రంగన్ భిక్షపతి, లక్ష్మయ్య, నర్సింహ, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన సమగ్ర కుటుంబ సర్వే

★8 వ తేది వరకు ఇండ్లకు స్టిక్కర్లు 9 నుంచి వివరాల సేకరణ




కందుకూరు, మేజర్‌న్యూస్ ( నవంబర్ 06): తెలంగాణలో సామాజిక, ఆర్థిక, ఉపాధి,రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభమైంది. మండలంలోని 35 గ్రామ పంచాయతీలలో 133 బ్లాక్‌లుగా ఏర్పాటు చేశారు. 133 బ్లాక్‌లకు 133 మంది ఎన్యూమరేటర్లను నియమించారు. ఒక్కో ఎన్యూమరేటర్‌కు 150 కుటుంబాలను అప్పగించారు. సర్వేలో భాగంగా బుధవారం నుండి 8 వ తేది వరకు తమకు కేటాయించిన ఇళ్లకు స్టిక్కర్ వేయనున్నారు. 9 వ తేది నుండి 75 ప్రశ్నలతో కుటుంబాల నుండి వివరాలు సేకరించనున్నారు. కందుకూరు గ్రామ పంచాయతీలో ఎంపీవో గీత సర్వేను పరిశీలించారు.

# నిరుపేద విద్యార్థులు అన్న నిర్లక్ష్యమా ఇది అగ్రకులాల అరాచక పాలన

- దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో తొలి కోడింగ్ అకాడమీ ఏర్పాటు చేసిన ఘనత కేసిఆర్ ది.... ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
- కాంగ్రెస్ పాలనలో గురుకుల పాఠశాలలో నిర్వీర్యమైతున్నాయి... డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
- కోడింగ్ విద్యార్థుల ప్రతిభకు వచ్చిన 17 కోట్ల రూపాయలతో భవనాలు నిర్మించడం ఏంటి....







మొయినాబాద్ మేజర్ న్యూస్ :దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం తొలి కోడింగ్ అకాడమీ ని ఏర్పాటు చేశారని అందులో నిరుపేద వర్గాలకు చెందిన ఎస్సీ ఎస్టీ విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసించేందుకు చర్యలు తీసుకున్నారని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కోడింగ్ అకాడమీ నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతుందని టిఆర్ఎస్ నాయకులు మాజీ ఐపీఎస్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు మండల పరిధిలోని పెద్ద మంగళారం గ్రామ రెవెన్యూ లో గల ఆజాద్ ఇంజనీరింగ్ కళాశాలలో కొనసాగుతున్న సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల్లో గత నాలుగు రోజులుగా విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు చేస్తున్న నిరసనలకు ఆయన బుధవారం గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థుల తల్లిదండ్రులను విద్యార్థులను వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు కోడింగ్ అకాడమీ ని ఏర్పాటు చేశారన్నారు అందులో ఉన్న విద్యార్థులకు నాణ్యమైన విద్య నాణ్యమైన భోజనం సకల సౌకర్యాలు కల్పించి సరిపడా అధ్యాపకులను పెట్టి విద్యాబోధన నిర్వహించారన్నారు కానీ ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా గురుకులాలను నాశనం చేసేందుకే కుట్ర పన్నుతూ నిరుపేద విద్యార్థులు చదువుకు దూరం కావాలనే ధోరణితో కోడింగ్ పాఠశాలలో 540 మంది విద్యార్థులు ఉంటే వారికి ముగ్గురు అధ్యాపకులను పెట్టి విద్య బోధన చెప్పించడం దారుణం అన్నారు అంతేకాకుండా కోడింగ్ విద్యార్థులు పరీక్షలు రాసి వారి ప్రతిభను కనిపరిచినందుకు ఓ కంపెనీ 17 కోట్ల రూపాయలు బహుమతిగా అందిస్తే వాటిని విద్యార్థుల అవసరాలకు కంప్యూటర్లకు ఇతరత్రా సౌకర్యాలు కల్పించేందుకు వాడకుండా విద్యార్థుల ప్రతిభకు వచ్చిన డబ్బులతో ప్రభుత్వ భవనాన్ని నిర్మించడం ఏంటని ఆయన ప్రశ్నించారు ఇది నిరుపేద విద్యార్థుల అన్న నిర్లక్ష్యమా లేక రేవంత్ రెడ్డి అగ్రకులాల ఆధిపత్య పాలన అన్న అహంకారంతో నిరుపేద విద్యార్థులకు విద్యను దూరం చేసే కుట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పన్నుతున్నాడని పేర్కొన్నారు గురుకులాలపై నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వానికి విద్యార్థులే తగిన బుద్ధి చెప్తారని అన్నారు కోడింగ్ అకాడమీలో శంకర్పల్లి గురుకుల పాఠశాల నుండి 220 మంది విద్యార్థులను ఎలా తీసుకొచ్చి చేర్పిస్తారని ఆయన ప్రశ్నించారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేసి కావలసిన అధ్యాపకులను నియమించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొంపల్లి అనంతరెడ్డి అవినాష్ దేశముల ఆంజనేయులు జవంత్ దప్పు రాజు సంజీవరావు షాబాద్ ప్రవీణ్ పరమేష్ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ చిరాగ్ మోహన్ గౌడ్‌కు మాతృవియోగం

**-చిరాగ్ మోహన్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి పార్థివ దేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ బీమ్ భరత్**



మొయినాబాద్ మేజర్ న్యూస్ : మొయినాబాద్ మాజీ ఎంపీటీసీ చిరాకు మోహన్ గౌడ్ తల్లి సత్య వతి దేవి గత కొంత కాలం గా అనారోగ్యంతో బాధప డుతూ మంగళవారం రాత్రి స్వర్గస్తులైనారు విష యం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జ్ ప్రామైన భీమ్ భరత్ బుధవారం ఉదయం చిరాగ్ మోహన్ గౌడ్ ఇంటికి చేరుకొని సత్యవతి దేవి పార్దివ దేహానికి నివాళులర్పించి మోహన్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ మొయినాబాద్ మాజీ ఉపసర్పంచ్ రాజేష్ గౌడ్ లను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మానయ్య కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు మర్రి రవీందర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ గణేష్, కుమ్మరి రమేష్, పాటీ శ్రీనివాస్ రెడ్డి , ఆర్ రాజు గౌడ్ వినోద్ కుమార్ , సయ్యద్ ఉమర్ , పి సుధాకర్ గౌడ్ పాల్గొన్నారు

## ఎంపీ నిధులతో మాల్ గ్రామానికి వీధిలైట్లు



యాచారం, మేజర్ న్యూస్ (నవంబర్ 6): మాల్ గ్రామ పంచాయతీకి భువ నగిరి పార్ల మెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి నిధులతో 28 ఎల్ ఈ డి లైట్లు మంజూరి అయ్యాయి. బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్, గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి 28 ఎల్ఈడి లైట్లు తీసుకొని గ్రామపంచాయతీలో పొందుపరిచారు. ఈ సందర్భంగా బట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ప్రత్యేక చొరవతో మాల్ గ్రామానికి ఎల్ఈడీ లైట్లు మంజూరు అయ్యాయని అన్నారు. మాల్ పరిధిలో లైట్లు లేని వీధుల్లో ఎల్ఈడి బల్బులను అమర్చడం జరుగుతుందని తెలిపారు. అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ హయాంలోనే జరుగుతుందని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ గుడు గుండ్ల కృష్ణ, గ్రామపంచాయతీ ఎలక్ట్రిషన్ దాసరి యాదయ్య, మొద్దం శ్రీనివాస్, మెట్టు బుచ్చయ్య, ఎల్లపెల్లి రాజు, మచ్చ ఐలయ్య, గిరి ముత్యాలు, చిన్నోళ్ల జంగయ్య, యాపర్ల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమాజానికి పాలు పెరుగులు అందించింది యాదవ జాతి

**- నీతికి నిజాయితీకి నిదర్శనంగా నిలిచేది యాదవులే - వాడిని సాది పశువులు పూజించే జాతి - షాద్‌నగర్ టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**




మొయినాబాద్ మేజర్ న్యూస్ : పూర్వకాలం నుండి పాడి పశువులను సాది వాటి నుండి పాలు పెరుగు వెన్న తీసి సమాజానికి అందించిన ఘన చరిత్ర యాదవులదని షాద్నగర్ టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు బుధవారం మండల మండల పరిధిలోని కాశనాద్ గ్రౌండ్లో అఖిలభారత యాదవ మహాసభ పేరుతో సదర్ సంబరాలు మొట్టమొదటిసారిగా ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండ లంలోని అన్ని గ్రామాల యాదవ సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని నృత్యాలు చేస్తూ గొర్రె పొట్టేలు దున్నపోతుల విన్యాసాల తో పెద్ద ఎత్తున నిర్వహించారు ముఖ్య అతిథులుగా కల్వకుర్తి టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే ఎంజాయ్ యాదవులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వకాలం నుండి పాడి పశువులను పెంచి వాటితో జీవనం సాగిస్తూ వాటి నుండి తీసిన పాలు పెరుగు వెన్న ను ఈ సమాజానికి అందించిన ఘన చరిత్ర యాదవ కులస్తులదే అని వారు అన్నారు ఎందుకంటే జంతువులన్నిటిలో పాడి పశువులతో అనుబంధం ఎక్కువ ఉన్న కులమేదైనా ఉంది అంటే అది యాదవ కులమేనని ఆయన తెలిపారు యాదవులు కురవలు వేరువేరు కాదని ఇద్దరూ ఒక తల్లి పిల్లలమేనని వారిని వేరుగా చూడొద్దని అందరము కలిసికట్టుగా ఉండి సమాజంలో వారికి ఉన్న విలువలను పెంచాలని ఆయన కోరారు కురువగొల్లలు ఈ సమాజంలో నీతికి నిజాయితీకి నిలుస్తారు అన్నారు ప్రస్తుత పరిస్థితుల్లో యాదవులందరూ వారి పిల్లలను చదివించి రాజకీయాల వైపు ఉన్నత చదువులు చదివించి రాణించాలని ముఖ్యంగా రాజకీయాల్లో వారు కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం శ్రీశైలం యాదవ్ శ్రీరామ్ నగర్ మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి టీపీసీసీ సభ్యులు షాబాద్ దర్శన్ హిమైత్ నగర్ మాజీ మల్లేష్ యాదవ్ బాకార మాజీ సర్పంచ్ సుధాకర్ ముదిగొండ రవి యాదవ్ యాదవ్ మహేందర్ ముదిరాజ్ అశోక్ యాదవ్ ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి బ్యాగర్ రాజు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సర్పంచ్ జంగయ్య జన్మదిన వేడుకులు



షాబాద్ మేజర్ న్యూస్ ( నవంబర్ 06 ) : షాబాద్ మండల కేంద్రంలోని మల్లారెడ్డి గూడా మాజీ సర్పంచ్ జంగయ్య పుట్టినరోజు షాబాద్ మాజీ సర్పంచ్ రవీందర్, కేక్ కట్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు రాపోలు, నర్సింలు, మన్మరి మాజీ సర్పంచ్ సత్యనారాయణ, రమేష్, రామస్వామి, పైల్వాన్,శ్రీనివాస్ రెడ్డి,కరుణాకర్, మొహిన్ రెడ్డి, పాషా, ఒగ్గు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు నాగోల్ పాఠశాలలో అవఘహన కార్యక్రమం



షాబాద్ మేజర్ న్యూస్ ( నవంబర్ 06 ) : యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ వారి సహాయంతో ఆకృతి ప్రాజెక్టు వారు నాలుగు మండలాలలో ఉన్న గణిత మరియు భౌతిక శాస్త్రం ఉపాధ్యాయులను నాగోల్ పాఠశాలకి వెళ్ళడం జరిగింది. వారికి టెక్నాలజీ యొక్క ఉపయోగాలు వాటిని ఏ విధంగా ఉపయోగించాలి అనే కొత్త తరహా అంశాలను తెలియజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ఉప్పల్, షాబాద్ ,మొయినాబాద్ ,మేడ్చల్ మండలాల నుండి 44 ఉన్నత పాఠశాలల నుండి మొత్తం 70 మంది భౌతిక, గణిత శస్త్ర ,ఉపాధ్యాయులు హాజరు కావడం జరిగింది. అలాగే క్వాల్కమ్మ్ నుండి సుధీర్, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ నుండి చంద్రకాంత్, ఆకృతి ప్రాజెక్టు నుండి , ముంతాజ్, అమర్నాథ్ యాదవ్, శ్రీను యాదవ్, మరియు ఆకృతి బృందం పాల్గొని ఈ యొక్క స్టెమ్ టీచర్స్ వర్క్ షాప్ ను విజయవంతంగా పూర్తి చేశారు.

## ముస్తఫా కాలనీలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**తల ఒకచోట మొండెం ఒకచోట హత్య చేసి ఉంటారని పోలీసుల అనుమానం**



మొయినాబాద్ మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని ముస్తఫా కాలనీలో తల ఒకచోట మొండెం ఒకచోట కుళ్ళిపోయి ఉన్నా ఓ వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం సాయంత్రం వెలుగు చూసింది సీఐ పవన్ కుమార్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మొయినాబాద్ లోని ముస్తఫా కాలనీ లో దట్టంగా ఉన్న పొదల్లో ఎవరో ఒక వ్యక్తిని హత్య చేసి అక్కడ పడవేసి ఉన్న విషయం కాలనీలోని కొందరు అటువైపు వెళ్లి చూసి భయభ్రాంతులకు గురై పోలీసులకు సమాచారము ఇచ్చారు దాంతో హుటాహుటిన సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని సంఘటనా స్థలాన్ని పరిశీలించగా ఒక వ్యక్తిని హత్య చేసి తల మొండెం వేరుచేసి పొదల్లో పడేసి వారం గడిచి ఉంటుందని నిర్ధారించారు కానీ మృతదేహం కుళ్ళిపోవడంతో గుర్తుపట్టేందుకు వీలు లేకుండా ఉన్నాయన్నారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## సర్దార్ నగర్‌లో రేషన్ బియ్యం పట్టివేత

షాబాద్ మేజర్ న్యూస్ ( నవంబర్ 06 ) :షాబాద్ మండల కేంద్రంలో మంగళవారం రోజున సాయంత్రం మరియు బుధవారం ఉదయము సర్దార్ నగర్ గ్రామ పరిధిలో పిడిఎస్ బియ్యం అమ్ముతున్నారని పక్కా సమాచారంతో షాబాద్ పోలీసులు సర్దార్ నగర్ గ్రామంనకు వెళ్లి పీడీఎస్ బియ్యం దాదాపుగా 35 క్వింటాళ్ళు స్వాధీన పరుచుకున్నారు. మరియు ముద్దాయిలను విచారణ నిమిత్తము పోలీస్ స్టేషన్ కు తరలించామని,కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని షాబాద్ సిఐ కాంతారెడ్డి తెలిపారు.